


www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 18 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 58 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## పిడుగుపాటుకు.. ఇద్దరు చిన్నారుల బలి..



# మహిళల ఓట్లు మాకే

- మళ్లీ అధికారం మాదే.. కోటి మందిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యం
- మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక కార్డులు
- బడాబాబులు రుణాలు ఎగ్గొడుతున్నారు
- మహిళలు క్రమశిక్షణతో తిరిగి చెల్లిస్తున్నారు
- సహాయక సంఘాలకు రూ.లక్ష కోట్లు ఇస్తాం
- ఆర్టీసీలో నడుపుకొనేందుకు మరో 600 బస్సులు
- నియోజకవర్గ కేంద్రాలకూ వి-హబ్ విస్తరణ
- నాలుగు జిల్లాల్లో 'విమెన్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్'
- వి-హబ్ స్టార్టప్ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి
- డ్రగ్స్ కట్టడిలో రాష్ట్రానికి అవార్డుపై సీఎం హర్షం





**హైదరాబాద్, మే 17 (అక్షరం న్యూస్)** : గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా 90 లక్షల మంది మహిళలు కాంగ్రెసకు ఓటేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కోటి మంది ఆడపడచులు తమకే ఓటేస్తారని, వారి ఓట్లతో రెండోసారీ కాంగ్రెస్సే అధికారంలోకి వస్తుందని అన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన విమెన్ ఆంత్రప్రెన్యూర్స్ హబ్ (వి-హబ్) రాష్ట్ర స్థాయి స్టార్టప్ సదస్సు శనివారం హైదరాబాద్‌లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి.. వ్యాపార ఆలోచనలున్న మహిళలను ప్రోత్సహించే 'విమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాం', కళాశాలల్లో

## హైదరాబాద్ పోలీసులను చూస్తే గర్వంగా ఉంది

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






**హైదరాబాద్, మే 17 (అక్షరం న్యూస్)** హైదరాబాద్ పోలీసులకు అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు లభించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల నియంత్రణలో తెలంగాణ పోలీస్ నెంబర్‌లో నిలవడం గర్వంగా ఉందన్నారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ కోసం తన కలలను సాకారం చేస్తున్న పోలీసులకు ఎప్పుడు మద్దతుగా ఉంటానని స్పష్టం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఎక్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ పోస్ట్ చేశారు.

# త్వరలో మంత్రివర్గ విస్తరణ

- ఈ నెలాఖరున లేదా జూన్ తొలివారంలో..
- 26 లేదా 27న పీసీసీ కార్యవర్గం ఖరారు
- సోషల్ మీడియాలో అసత్య ప్రచారాల కట్టడికి చట్టంపై కసరత్తు : మహేశ్‌గౌడ్

**హైదరాబాద్, మే 17 (అక్షరం న్యూస్)** రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ ఈనెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో ఉండే అవకాశం ఉందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేషకుమార్‌గౌడ్ అన్నారు. నిజామాబాద్‌లోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో శనివారం విలేకరులతో ఆయన చిట్‌చాట్ చేశారు. రాష్ట్రంలో వివిధ సమీకరణాల వల్లే మంత్రివర్గ విస్తరణ జాప్యం అవుతోందన్నారు. రాష్ట్ర పీసీసీ కార్యవర్గం ఈనెల 26 లేదా 27న ఖరారు అయ్యే అవకాశం ఉందని తెలిపారు. అన్ని అంశాలను పరిశీలించి పార్టీ కోసం పనిచేసిన వారికి, సామాజిక సమీకరణాలకు అనుగుణంగా అందరికీ అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. సీఎం, మంత్రులు, పార్టీ సీనియర్ నేతలంతా కలిసే పని చేస్తున్నారని, ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను తీర్చడమే లక్ష్యంగా తాము ముందుకు వెళ్తున్నామని చెప్పారు.



# యాసంగి ధాన్యం సేకరణలో రికార్డు

- 51.30 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు
- మూడేళ్లలోనే రికార్డు బ్రేక్: మంత్రి ఉత్తమ్
- మరో నెల వరకూ ధాన్యం కొనుగోళ్లు


**హైదరాబాద్, మే 17 (అక్షరం న్యూస్)** ఈ ఏడాది యాసంగిలో వరి సిరులు కురుస్తున్నాయి. 60లక్షల ఎకరాల్లో రైతు లు వరి సాగు చేశారు. 130 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందన్న అంచనాలకనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు రోజూ 1.75 లక్షల నుంచి 2 లక్షల టన్నుల ధాన్యం కాంటా పెడుతున్నారు. ఇప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో పది లక్షల టన్నుల పైచిలుకు తూకం వేయని ధాన్యం ఉందని పౌర సరఫరాలశాఖ నివేదికలు చెబుతున్నాయి. మరో నెల పాటు ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించడంతో నిర్ణీత 71లక్షల మెట్రిక్ టన్నులకు మించి ధాన్యం సేకరణ పూర్తవుతుందని అధికారులు చెబుతున్నారు.





# భారత్, పాక్‌లు చర్చించుకోవాలి

## రష్యా సూచన



న్యూఢిల్లీ, మే 17: సమస్యల పరిష్కారానికి భారత్,పాకిస్థాన్‌లు చర్చలు జరుపుకోవాలని రష్యా సూచించింది. ఇప్పటికే అమెరికా, చైనాలు ఇలాంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయగా తాజాగా ఆ జాబితాలో రష్యా చేరింది. సరిహద్దుల్లో మిలటరీ చర్యల నిలుపుదల, కాల్పుల విరమణకు ఈ నెల పదో తేదీన కుదిరిన ఒప్పందం స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపింది. ఘర్షణలు పునరావృతం కాకుండా విభేదాలను చర్చలు, సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని, రాజకీయ అంగీకారానికి రావాలని పేర్కొంది.

# మానవళికి ముప్పుగా మారిన పాక్

## నిప్పులు చెరిగిన ఒవైసీ



## కాళేశ్వరం కేసులో మంత్రి

# శ్రీధర్‌బాబుకు ఊరట

**హైదరాబాద్, మే 17 (అక్షరం న్యూస్)** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ చేస్తుండగా వారి విధులకు ఆటంకం కలిగించారంటూ 2017లో ప్రస్తుత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుపై నమోదైన కేసును శనివారం నాంపల్లి కోర్టు కొట్టేసింది.సరైన సాక్ష్యాధారాలు లేకపోవడంతో శ్రీధర్‌బాబు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, ప్రభుత్వ సలహాదారుడు హెచ్.వేణుగోపాల్‌తో సహా మరో 13 మంది కాంగ్రెస్ నాయకులు, సుమారు 300 మంది రైతులను ఈ కేసులో నిర్దోషులుగా కోర్టు ప్రకటించింది.



# మహిళల ఓట్లు మాకే

యువతుల కోసం 'గ్రాస్ రూట్ యూత్ ఇన్నొవేషన్ ప్రోగ్రాం'లను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "ఇందిరాగాంధీ నేతృత్వంలో దేశం ఎంతో అభివృద్ధి సాధించింది. సోనియాగాంధీ నేతృత్వంలో రెండుసార్లు యూపీఏ ప్రభుత్వం ఆర్టీఐ, ఆర్టీఏ, ఆహార భద్రత, ఉపాధి హామీ వంటి చరిత్రాత్మక పథకాలను ప్రారంభించింది. ఇందిర, సోనియా నేతృత్వంలో దేశం మహిళా సాధికారిత వైపు పరుగులు పెట్టింది. అందుకే రాష్ట్రంలోని మహిళలంతా కాంగ్రెసకే మద్ద తు పలుకుతున్నారు. వారి ఆశయాలను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తోంది" అని అన్నారు. రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం ఆరోగ్య భద్రత కల్పిస్తుందని సీఎం చెప్పారు. వారికి యునిక్ నంబర్ గానీ, క్యూఆర్ కోడ్ గానీ ఉండే గుర్తింపు కార్డును జారీ చేసే విధానాన్ని అమల్లోకి తేవాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్‌ను ఆదేశించారు. ఆరోగ్య, ఆర్థికపరమైన వివరాలతో కూడిన డేటా బేస్ తయారు చేసి అందరికీ ఆరోగ్య పరీక్షలు చేయించాలని, ప్రతి ఆరోగ్య పరీక్ష వివరాలను అందులో పొందుపరచాలన్నారు.

మహిళలకు మరో 600 బస్సులు..

తెలంగాణ 'ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ'ను సాధించాలంటే రాష్ట్రంలో కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలని, ఆ లక్ష్య సాధనలో భాగంగానే ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా ఒక్కో మహిళ నెలకు దాదాపు రూ.5వేల మేరకు ఆదా చేస్తున్నారని, ఆర్టీసీ కూడా లాభాల బాట పట్టిందని చెప్పారు. "ఆర్టీసీ ద్వారా నడుపుకోవడానికి మహిళా గ్రూపులకు ఇప్పటికే 150 బస్సులను కేటాయించాం. త్వరలో మరో 600 బస్సులను అందించనున్నాం. అవసరమైతే భవిష్యత్తులో మరిన్ని కేటాయిస్తాం. పెద్ద కార్పొరేట్ సంస్థలే నిర్వహించే వ్యాపారాల్లో సైతం మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నాం. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తికి మహిళా సంఘాలను ప్రోత్సహించి రాష్ట్ర విద్యుత్ శాఖ ద్వారా ఒప్పందాలు చేస్తున్నాం. హైటెక్ సిటీలోని శిల్పకళా వేదికలో మహిళా సంఘాల ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునే సౌలభ్యం కల్పించాం. ఇలా మహిళలకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నాం" అని సీఎం రేవంత్ వివరించారు. 2014 నుంచి ఇప్పటివరకు ప్రభుత్వరంగ బ్యాంకుల నుంచి రూ.17 లక్షల కోట్ల రుణాలను పలు కార్పొరేట్ సంస్థలు ఎగవేశాయని సీఎం తెలిపారు.

వారికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సహకరించిందని ఆరోపించారు. బడాబాబులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు ఎగ్గొడుతుంటే.. రాష్ట్రంలోని మహిళా సంఘాలు ఎంతో క్రమశిక్షణతో రుణాలను తిరిగి చెల్లిస్తున్నారని ప్రశంసించారు. గతేడాది రూ.20 వేల కోట్ల మేరకు బ్యాంకుల నుంచి రుణాలు ఇస్తే.. ఒక్క రూపాయి ఎగవేయకుండా తిరిగి చెల్లించారని తెలిపారు. మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా స్వయం సహాయక సంఘాలు బలంగా ఉన్నాయని, పట్టణ ప్రాంతాల్లో పెద్దఎత్తున సభ్యులను ఈ సంఘాల్లో చేర్పించా లన్నారు. వి–హబ్‌ను రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నామని, వరంగల్, హన్మకొండ, పెద్దపల్లి, నల్లగొండ, వికారాబాద్ జిల్లాల్లో వి–హబ్ 'విమెన్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్'లను ఏర్పాటు చేస్తున్నామని సీఎం ప్రకటించారు. ఇతర జిల్లాల్లోనూ ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటుచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి సంజ య్ కుమార్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, పరిశ్రమల శాఖ సంచాలకులు గుర్రం మల్సూర్, వి–హబ్ సీఈవో సీత పల్లచోళ్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్‌తోపాటు 17సంస్థలతో వి–హబ్ ఒప్పందం కుదుర్చుకుంది.

ఆర్థిక క్రమ శిక్షణ ఆడబిడ్డల స్వంతం : సీఎం రేవంత్

: దేశంలో రూ.16 లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీలకు అప్పు ఇస్తే ఎగ్గొట్టి దేశం విడిచి వెళ్లారని, కానీ ఆడబిడ్డలకు అప్పు ఇస్తే.. ఒక్క రూపాయి ఎగ్గొట్టకుండా వడ్డీతో సహా చెల్లిస్తున్నారని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆర్థిక క్రమశిక్షణ తమ ఆడబిడ్డల సొంతం అని అన్నారు. ఫిల్మ్ నగర్ లోని జెఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ఇవాళ జరిగిన వి హబ్ విమెన్? యాక్సిలరేషన్ ప్రోగ్రాంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఇప్పటికే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని మహిళలకు అప్పగించామని అంటూ వారు సమర్ధవంతంగా నిర్వహిస్తే అవసరమైతే మరో వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

దేశాన్ని గెలిపించిన శక్తి మహిళా శక్తిదని రేవంత్ ప్రశంసించారు. ఇండియా, చైనా యుద్ధం జరిగినపుడు, 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం జరిగిన సమయంలో ఇందిరమ్మ మహిళా శక్తిని ప్రపంచానికి చాటారని గుర్తుచేశారు. మహిళా శక్తిని కాంగ్రెస్ ఎప్పుడూ తక్కువ అంచనా వేయలేదని చెప్పారు. మహిళా శక్తి దేశానికి అండ అని నిరూపించిన ఘనత కాంగ్రెస్‌దని ఉద్ఘాటించారు రేవంత్ రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తికి చేయూతనిచ్చే చాలా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి మహిళలకు ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ నజరానా అందించారని గుర్తుచేశారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ లాభాల బాటలో నడుస్తోందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ఆడబిడ్డలకు అప్పగించామని సీఎం తెలిపారు.

ఇక స్వయం సహాయక సంఘాల మహిళలు ఉత్పత్తి చేసిన వాటినే రాష్ట్రానికి వచ్చే అతిథులకు బహుమతులుగా అందిస్తున్నామని గుర్తు చేశారు. ఆడబిడ్డలను ప్రోత్సహించడమే తమ ప్రభుత్వ విధానమన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చేందుకు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం'అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

దేశానికి మహిళలు ఆదర్శం

%'విద్యార్థుల యునిఫార్మ్ కుట్టుపనిని మహిళా సంఘాలకు అప్పగించి వారికి భరోసా కల్పించామని పేర్కొన్నారు రేవంత్ రెడ్డి. వ్యాపారంలో మహిళలను ప్రోత్సహిస్తున్నామని పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాలు వారికే అప్పగిస్తున్నామన్నారు.. అదానీ, అంబానీలకు పరిమితమైన వ్యాపారాలను మహిళలు చేసేలా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. శిల్పారామంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు స్టాల్స్‌ను కేటాయించామని వెల్లడించారు.. ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడినప్పుడే రాష్ట్రం ఆర్థికంగా పురోగతి సాధిస్తుందని తాను నమ్ముతున్నానని అన్నారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం : సీఎం రేవంత్

మహిళలే దేశానికి ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ జేఆర్సీ కన్వెన్షన్ లో వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు.

అనంతరం మాట్లాడుతూ.. "మహిళా శక్తిని ప్రపంచానికి ఇందిరాగాంధీ చూపించారు. రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకోవాలంటే కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి. మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తీసుకొచ్చాం. ఆడబిడ్డలకు రూ.500కే సిలిండర్ అందిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను మహిళలకే అప్పగించాం. ఈ నెల 21న ఇందిరా మహిళ స్టాళ్లను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శిస్తారు. సెర్ప్ సభ్యుల సంఖ్యను కోటి మందికి చేర్చాలి. కార్పొరేట్ కంపెనీలకు డబ్బులు ఇస్తే తీసుకొని పలువురు దేశం విడిచి పారిపోతున్నారు. మహిళలకు ఇచ్చే ప్రతి రూపాయి వడ్డీతో సహా చెల్లిస్తున్నారు" అని రేవంత్ రెడ్డి తెలిపారు.

# మానవళికి ముప్పుగా మారిన పాక్

న్యూఢిల్లీ: పాకిస్తాన్ నిరంతరం ఉగ్రవాదానికి చేయూతనిస్తూ మానవాళికే ముప్పుగా పరిణమించిందని ఏఐఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ కౌంటర్ ఆపరేషన్ నిర్వహించిన నేపథ్యంలో పీటీఐకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పాకిస్తాన్ వైఖరిని ఒవైసీ తీవ్రంగా ఎండగట్టారు.

పాకిస్తాన్ స్పాన్సర్డ్ టెర్రరిస్టులు చాలాకాలంగా అమాయక ప్రజలను ఊచకోత కోస్తుండటాన్ని ప్రపంచం ముందు ఎండగట్టాలని ఒవైసీ అన్నారు. "పాకిస్తాన్ పెంచిపోషిస్తున్న ఉగ్రవాద బాధిత దేశాల్లో భారత్ కూడా ఉంది. పాకిస్తాన్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ జియా–ఉల్–హక్ సమయం నుంచే ఇది మొదలైంది. ఈ విషయాన్ని ప్రపంచ దేశాలకు మనం తెలియచెప్పాలి. కాందహార్ విమానం హైజాక్, 26/11 ముంబై ఉగ్రదాడి, 2001 పార్లమెంటుపై దాడి, ఉరి, పఠాన్‌కోట్ ఘటనలు, రియాసి, పహల్గాంలో ఏడుగురు పర్యాటకులను కాల్చిచంపడం వంటివి ఈ కోవలేనివే. ఈ ఉగ్రదాడులు మానవాళికి ముప్పు. వరుసపెట్టి జరుగుతున్న ఈ అమానుష దాడులు ఏళ్లతరబడి ఇండియాను కుదిపేస్తున్నాయి" అని ఒవైసీ అన్నారు.

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఏప్రిల్ 22న ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా 26 మంది టూరిస్టులను కాల్చిచంపారు. దీంతో 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ మే 7న ఉగ్రవాదులపై విరుచుకుపడింది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రశిబిరాలపై మెరుపుదాడి జరిపి 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఇస్లామిక్ దేశం అని చెప్పుకుంటూ పాక్ ఉగ్రదాడులకు దిగుతుండటాన్ని ప్రపంచ దేశాల ముందు ఎండగట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఒవైసీ అన్నారు. "పాకిస్తాన్ తనను తాను ఇస్లామిక్ దేశంగా ప్రచారం చేసుకునే ప్రయత్నాలు చేస్తోంది. కానీ ఇండియాలో 20 కోట్ల మంది ముస్లింలు ఉన్నారు. ఈ విషయాన్ని కూడా ప్రపంచ దృష్టికి మనం తీసుకెళ్లాలి" అని అన్నారు.

పాకిస్తాన్ సిద్ధాంతం ఇదే..

మతపరమైన విభజనలు సృష్టించడం, దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడం పాకిస్తాన్ అప్రకటిత సిద్ధాంతమని ఒవైసీ వెల్లడించారు. 1947లో జమ్మూకశ్మీర్‌లోకి గిరిజన ఆక్రమణదారులను పాకిస్తాన్ పంపినప్పుడే ఆ దేశం పన్నాగలను భారత్ కనిపెట్టిందని అన్నారు. అప్పట్నించి పాకిస్తాన్ తమాషా చేస్తూనే ఉందని, రేపటి రోజు కూడా చేయవచ్చని, దీనికి ఫుల్‌స్టాప్ పెట్టే ఆలోచన దానికి ఎంతమాత్రం లేదని చెప్పారు. అయితే, పహల్గాం ఉగ్రదాడితో భారత్ ఇంకెంతమాత్రం సహించగలిగే పరిస్థితి లేకపోయిందని చెప్పారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని అంతర్జాతీయ వేదికల దృష్టికి భారత్ తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. విదేశాలకు పంపించే అఖిల పక్ష ప్రతినిధుల బృందంలో తాను ఉండే విషయం కానీ చైర్‌పర్సన్ ఎవరనేది కానీ తనకు తెలియదని ఒక ప్రశ్నకు సమాధానంగా ఒవైసీ చెప్పారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధికి అన్ని రకాల రవాణా వ్యవస్థలు అవసరం

**నల్ల బంగారంతో రాష్ట్రానికే వెలుగులు జిమ్మిన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

**గిరిజన జిల్లాను అభివృద్ధిలో నవ కాంతులతో ముందుకు తీసుకువెళ్తాం**

**గోదావరి నదిపై నావిగేషన్ అధ్యయనం చేపట్టాలి**

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**భద్రాద్రి కొత్తగూడెం మే 17 (అక్షరం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర అభివృద్ధికి రోడ్డు, రైల్వే, ఎయిర్ మరియు జల రవాణా వ్యవస్థలు అవసరమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో పలు విద్యుత్ ఉప కేంద్రాలు మరియు కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ గిరిజన ప్రాంతం, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామాలయం అభివృద్ధికి రామాలయం చుట్టూ జాతీయ రహదారులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కొత్తగూడెం నుండి కౌతాలంపూర్, కొత్తగూడెం నుండి హైదరాబాద్ వయా ఇల్లందు రహదారుల నిర్మాణం జరుగుతుందని అలాగే పోలవరం, సమ్మక్క సారక్క, అన్నారం, సుందెల్ల మరియు కాళేశ్వరం రిజర్వాయర్లు పూర్తి అయినవి కాబట్టి నావిగేషన్ అధ్యాయనం చేపట్టి జల రవాణా కు ప్రణాళికలు చేపట్టాలని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు ని కోరారు. జిల్లాలో ఎయిర్పోర్ట్ కోసం గతంలో సూచించిన స్థలం ఎయిర్పోర్ట్ ఆఫ్ ఇండియా కొన్ని కారణాల వలన అనుమతులు లభించలేదని, ఎయిర్పోర్ట్ నిర్మాణం కొరకు త్వరలోనే మళ్లీ అధ్యయనం చేపడతామని తెలిపారు. గిరిజన జిల్లా అయినటువంటి జిల్లాలో నల్ల బంగారంతో రాష్ట్రానికే వెలుగులు జిమ్మిన జిల్లా లో అభివృద్ధి ఆగకుండా మారిన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రజలకి ఏది అవసరమో వాటిని అందించడంలో ప్రభుత్వం ముందు ఉంటుందని మంత్రి తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్ సంబంధించి అన్ని నియోజకవర్గాల్లో శాసనసభ్యులు తమ పరిధిలో కెనాల్ నిర్మాణానికి భూమి సేకరణకు చర్యలు చేపట్టాలన్నారు. ఆర్థికపరమైన కష్టాలు ఉన్నప్పటికీ భవిష్యత్తులో ఆదాయాన్ని పెంచుకొని ఈ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా ఉండే విధంగా అభివృద్ధి చేస్తూ ఈ గిరిజన జిల్లాను నవ కాంతులతో మెరిసే విధంగా అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్లడమే మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని రైతులు, రైతు కూలీలు, కార్మికులు మరియు ఉద్యోగులు వారి అభివృద్ధికి మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్ కు ఎటువంటి లోటు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గానికి మూడు నుంచి 6 విద్యుత్ ఉప కేంద్రాలు నిర్మించడమే లక్ష్యంగా శనివారం జిల్లాలో ఈ శంకుస్థాపనలు చేపట్టమని మంత్రి తెలిపారు. పామాయిల్ తోటలకు లోవెల్టేజీ సమస్యలు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. అడవి స్థానంలో ఆయిల్ ఫామ్ సాగు చేపడుతున్నారని జిల్లా కలెక్టర్ ప్రోత్సాహంతో గిరిజనులు పోడు భూమిలో ఎక్కడైతే నీటి సౌకర్యం లేదో అక్కడ వెదురు పెంపకం ద్వారా ఆదాయం గడించి గిరిజనులు ఆర్థిక అభివృద్ధి చెందుతున్నారని అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగులో అంతర్పంటగా మునగ సాగు చేపడుతూ కలెక్టర్ సారథ్యంలో రైతులు అభివృద్ధి చెందుతున్నారన్నారు. ఒక మాట చెప్పగానే దానిపై అధ్యయనం చేసి, పరిశీలించి దానికి కావలసిన అన్ని ప్రణాళికలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించి అనుమతులు తీసుకుంటున్న డైనమిక్ కలెక్టర్ ఉండటం ఈ గిరిజన ప్రాంతం అదృష్టం అని మంత్రి కొనియాడారు. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కొరకు జిల్లా కలెక్టర్ ప్రతిపాదించిన వెంటనే ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని ప్రపంచవ్యాప్తంగా మన జిల్లా విద్యార్థులు రాణిస్తారని మంత్రి ఆకాంక్షించారు. త్వరలోనే ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ పనులు ప్రారంభిస్తామని తెలిపారు.



## హైదరాబాద్ పోలీసులను చూస్తే

# గర్వంగా ఉంది

రేవంత్ ట్వీట్ ఇదే..

వివిధ రంగాల్లో ప్రపంచానికి తెలంగాణ రోల్ మోడల్ గాఉండాలన్నది నా ఆకాంక్ష. మాదకద్రవ్యాల నియంత్రణలో 138 దేశాలతో పోటీ పడి ఈ రోజు తెలంగాణ పోలీస్ ప్రపంచంలో నెంబర్ వన్ స్థానాన్ని సాధించడం గర్వంగా ఉంది. ఈ ఘనతను సాధించిన హైదరాబాద్ నార్కొటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చీఫ్ సీవీ ఆనంద్‌కు, ఆయన బృందానికి నా ప్రత్యేక అభినందనలు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం నేను కంటున్న కలలను సాకారం చేయడానికి కృషి చేస్తున్న ప్రతి పోలీస్‌కు నేను మద్దతుగా ఉంటాను అంటూ సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

## పిడుగుపాటుకు.. ఇద్దరు చిన్నారుల బలి..

తూప్రాన్,: పిడుగు పడడంతో ఇద్దరు చిన్నారులు మృతిచెందగా, మరొకరికి గాయాలైన ఘటన ఉమ్మడి మెదక్ జిల్లాలోని తూప్రాన్ లో చోటుచేసుకుంది. క్రికెట్ ఆడుతుండగా భారీ వర్షం రావడంతో చిన్నారులు చెట్టు కిందికి వెళ్లగా ఈ చెట్టుపై పిడుగు పడడంతో ఇద్దరు మృతిచెందగా, ఒకరికి గాయాలైన ఘటన శనివారం సాయంత్రం తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పడాలపల్లిలో జరిగింది.

గ్రామానికి చెందిన నడిపల్లి యశ్వంత్ (13), పంబాల ప్రశాంత్ (15), ముఖద్దం రవికిరణ్ లు శివారు కుంట ప్రాంతంలో క్రికెట్ ఆడుతుండగా ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో భారీ వర్షం రావడంతో సమీపంలోని చెట్టు కిందకు వెళ్లి నిలుచున్నారు. చెట్టుపై భారీ స్థాయిలో పిడుగు పడడంతో ఇద్దరు చిన్నారులు అక్కడికక్కడే మృతిచెందగా రవికిరణ్ కు స్వల్ప గాయాలవడంతో తూప్రాన్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈఘటనతో మృతిచెందిన చిన్నారుల తల్లుల రోదనలు అందరినీ కంటతడి పెట్టించాయి. తూప్రాన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# త్వరలో మంత్రివర్గ విస్తరణ

కావాలనే బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రిని మార్చాల్సిన అవసరం ఏముందని, అందరిని కలుపుకొని పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

ప్రతిపక్ష నేతలు అన్ని విషయాలను వక్రీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని, మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలను కూడా వక్రీకరించారని ఆరోపించారు. ఆమె మాట్లాడిన మొత్తం విషయాలను పరిశీలించకుండా కొన్ని వ్యాఖ్యలను మాత్రమే సోషల్ మీడియాలో వైరల్ చేశారని మండిపడ్డారు. దీనిపైన ఆమె వివరణ కూడా ఇచ్చారని చెప్పారు. అసత్య ప్రచారాలు చేసిన వారిపై సైబర్ క్రైమ్‌లో కేసులు పెడుతున్నామని తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను కట్టడి చేసేందుకు మధ్యప్రదేశ్‌లో ఒక చట్టాన్ని తీసుకొచ్చారని, తెలంగాణలోనూ అటువంటి చట్టాన్ని తీసుకోచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. మహిళా కాంగ్రెస్ ఆందోళనలు సర్వసాధారణం అని తమ పార్టీలో మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎసకు రాష్ట్రంలో భవిష్యత్తు లేదని, ఆ పార్టీలో ప్రస్తుతం మూడు ముక్కలాట నడుస్తోందన్నారు. కవితకు కేసీఆర్‌కు, కవితకు కేటీఆర్‌కు, కేటీఆర్ హరీశ్‌రావుకు మధ్య పంచాయితీ నడుస్తోందని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని, ఆ రెండు పార్టీలే కలిసి పని చేస్తున్నాయని ఆయన అన్నారు.

# భారత్, పాక్‌లు చర్చించుకోవాలి

మాస్కోలో రష్యా విదేశాంగ అధికార ప్రతినిధి మారియా జఖరోవా ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భారత్–పాక్‌ల మధ్య తలెత్తిన ఘర్షణ, అనంతరం కుదిరిన కాల్పుల ఒప్పందంపై రష్యా వైఖరి ఏమిటంటూ విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆమె ఈ సమాధానం ఇచ్చారు. రెండు దేశాల మధ్య ప్రత్యక్ష చర్చలు జరగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. చర్చలను పునఃప్రారంభించాలని అన్నారు

# యాసంగి ధాన్యం సేకరణలో రికార్డు

ఇప్పటికీ ఉమ్మడి వరంగల్, కరీంనగర్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో వరి కోతలు సాగుతుండటంతో జూన్ మొదటి పక్షం రోజుల వరకూ ధాన్యం కొనుగోళ్లు జరిగే అవకాశాలున్నాయి. ప్రభుత్వం శనివారానికి 51.39 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుచేసింది.

ఈ యాసంగిలో ఇప్పటికే 50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణతో రికార్డు బ్రేక్ చేశామన్న పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి.. ఇది గత మూడేళ్లలోనే రికార్డు అని పేర్కొన్నారు. ఈసారి 71లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తామన్నారు. ఈ ఏడాది కొత్తగా 1,311 కేంద్రాలతో మొత్తం 8,348 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ సాగుతోందని చెప్పారు. 2022–23 యాసంగి మే 15కల్లా 25.35 లక్షల మెట్రిక్ టన్నులు, 2023–24లో 32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పౌరసరఫరాల సంస్థ సేకరించింది. కాగా, ఇప్పటివరకూ సేకరించిన ధాన్యంలో సన్న రకం 17.37 లక్షల మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 34 లక్షల మెట్రిక్ టన్నులు ఉంటాయి. అంటే పౌరసరఫరాల సంస్థ రూ.11,913 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేయగా, రూ.8,511 కోట్లు రైతులకు చెల్లించింది. అకాల వర్షాలతో కల్లాల్లో ఆరబోసిన ధాన్యం, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడుస్తోంది. తడిసిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకే కొనాలని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ ఆదేశించారు.

## కొత్తగూడెంలో విమానాశ్రయ ఏర్పాటుకు కృషి చేస్తా..:

**ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**



**భద్రాద్రి కొత్తగూడెం మే 17 (అక్షరం న్యూస్)**

హైదరాబాద్ తర్వాత.. రెండో అతిపెద్ద పారిశ్రామిక కేంద్రమైన కొత్తగూడెంలో విమానాశ్రయ ఏర్పాటు కోసం కేంద్రస్థాయిలో కృషి చేస్తున్నట్లు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి అన్నారు. గతంలో కేంద్ర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని పలుమార్లు కలిశామని, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా.. నుంచి కేంద్ర ప్రత్యేక బృందం కూడా వచ్చి సర్వే చేసిందని గుర్తు చేశారు. ఇక్కడి కలెక్టర్.. కేంద్రానికి ఓ రిపోర్ట్ కూడా ఇవ్వబోతున్నారని అన్నారు. అలాగే.. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించిన ముగ్గురు మంత్రులు ఉన్నారని, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అభివృద్ధికి వారు రాష్ట్రంలో మిగతా జిల్లాలన్నింటీ కంటే ఎక్కువ నిధులు ఇక్కడికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారని వివరించారు.

# ఇండ్ల కేటాయింపులో అధికారపార్టీ నాయకుల జోక్యాన్ని నివారించాలి







**సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య**

మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మే 17 (అక్షరం న్యూస్) గంగారం మండలం లోని ప్రభుత్వ పథకాలలో పారదర్శకతను, ప్రమాణాలను పాటించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుంటుందని,ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ప్రజాప్రతినిధుల, అధికార పార్టీ నేతల జోక్యాన్ని నివారించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు. ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో జరుగుతున్న అవినీతి అవకతవకలను అరికట్టాలని కోరుతూ గంగారం మండల కేంద్రంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రదర్శన, ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రాతిపదికగా నిరుపేదలకు ప్రాధాన్యతా క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను గ్రామసభల ఆమోదం తో కేటాయించాలని డిమాండ్ చేశారు. అధికార యంత్రాంగాన్ని నామినల్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా చేసే ఎంపిక ప్రక్రియను రద్దు చేయాలన్నారు. ప్రజాపాలన పేరుతో అమలు చేస్తున్న పక్షపాత ఏకపక్ష విధానాలకు స్వస్తి పలకాలని,ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను రద్దు చేసి ఇండ్ల ఎంపిక బాధ్యతను అధికారులకు అప్పగించాలని కోరారు

పదేళ్ళ టిఆర్ఎస్ పాలన అవినీతి అక్రమాలతో సాగిందని, తాము అధికారంలోకి వస్తే పారదర్శకమైన ప్రజాపాలన అందిస్తామని హామీయిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి గత ప్రభుత్వాలను తలదన్నే విధంగా ఏక పక్షంగా వ్యవహరిస్తున్నదని గౌని ఐలయ్య అన్నారు. పేదలందరికీ ఇందిరమ్మ యిండ్లు యిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ స్వంత పథకంగా మార్చివేసిందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను వేసి ఎలాంటి ప్రమాణాలు, పద్ధతులు పాటించకుండా ఇష్టారాజ్యంగా ఇండ్ల కేటాయింపులు చేస్తున్నారని, సమగ్ర ఇటింటి కుటుంబ సర్వే చేసి ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారి పేర్లను పంచాయతీ గ్రామ సభలలో చదివి ఆ లిస్టులను ఆన్లైన్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సర్వే ప్రకారం నిరు పేదలైన వారికి ప్రాధాన్యతా క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించకుండా గుట్టు చప్పుడు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పేర్లు రాయించుకొని ఎమ్మెల్యే, ఇన్ చార్జ్ మంత్రుల సిఫారసులతో లిస్టు ఫైనల్ చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే నియోజక వర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్దిదారుల లిస్టు ఫైనల్ అయిందని, 2వ, 3వ దశ లిస్టులు కూడా ఫైనల్ అవుతున్నాయని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించాడని, ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో భారీగా అవినీతి, అశ్రిత పక్షపాతం చోటు చేసు కొంటున్నాయని అన్నారు. గతంలో టీఆరిస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లను ఎమ్మెల్యేల ద్వారా కేటాయింపులు చేయటంపై పెద్ద ఎత్తున విమర్శలు, వ్యతిరేక రావటం, కోర్టుకూడా జోక్యం చేసుకోవటంతో వెనక్కి తగ్గి లాటరీ పద్దతిలో ఇండ్లను ఎంపిక చేసే విధంగా జీవో నెంబర్ 12ను తీసుకొచ్చిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఆ పద్దతిని కూడా పాటించకుండా ఇష్టానుసారంగా, ఏకపక్షంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు పాల్పడుతున్నదని ఆరోపించారు.. ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కూడా అవకాశం యివ్వకుండా ఇన్ చార్జ్ మంత్రి ఆమోదంతోనే ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరగాలని నిబంధన పెట్టిందని,ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వ పథకంగా కాకుండా పూర్తిగా కాంగ్రెస్ పార్టీ స్వంత పథకంగా అమలు చేసుకోవటానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకొంటున్నదని విమర్శించారు. ఈధర్నాలో పార్టీ జిల్లా నాయకులు బూర్క వెంకటయ్య, ప్రగతి శీల మహిళా సంఘం(%బూజౌ%) జిల్లా సహాయ కార్యదర్శి వజ్జ సమ్మక్క, ఏఒకేఎంఎస్ జిల్లా నాయకులు యాప వెంకటయ్యలు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో పార్టీ ప్రజాసంఘాల నాయకులు ఈసం సారయ్య,మాజీ జడ్పీటీసీ సువర్నపాక పుల్లక్క,పసునూరి రాజమల్లు,ఈసం జగ్గారావు, జోగ వెంకటయ్య, జెజ్జరి సుభద్ర, సిద్దబోయిన లక్ష్మి, వాసం సరోజన,మొల్కం పోతక్క,పీడియస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగరాజు, రాష్ట్ర నాయకులు బోనగిరి మధు,
పోలెబోయిన కిరణ్ కుమార్, గుర్రం అజయ్,మర్రి మహేశ్,పుల్లూరి సింహాద్రి, మాదారపు నాగరాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు పేదింటిలకు ఒక వరం : బస్వారాజ్ పటేల్

**మద్నూర్ /మే 17 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

డోంగ్లీ మండలం పెద్ద టాక్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కొరకు భూమి పూజ నిర్వహించడం జరిగిందని గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు విలాస్ గైక్వాడ్ తెలిపారు. శనివారం రోజున గ్రామంలో మంజూరైనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కొరకు భూమి పూజ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బస్వారాజ్ (రాజు ) పటేల్ నిర్వహించడం జరిగింది. పార్టీ అధ్యక్షుడు బస్వారాజ్ పటేల్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు కృషి స్వభావం తో పేదింటి వారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం తో పాటు అన్ని వర్గాల వారికి సమూచిత స్థానం కల్పించి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిచేకూర్చడం జరుగుతుందని తెలిపారు. గ్రామ స్థాయిలలో ప్రజలకు మంచి సౌకర్యాలు, సదుపాయాలు కల్పించాలనే లక్ష్యం తో గ్రామాలలో వర్ష కాలం ప్రారంభం కాకా ముందే సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. గ్రామంలో మంజూరైనా డబుల్ బెడcరూమ్ నిర్మాణాల ద్వారా ఆయా కుటుంబాలలో ఎన్నో ఏండ్ల నుండి చూస్తున్న ఇంటి నిర్మాణాలు చేపట్టడం ప్రారంభం కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేయడం జరుగుతుంది. గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన విధానం ద్వారా ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు సహకారం తో డోంగ్లీ మండలంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి మాయంగా ఏర్పడే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం భూమి పూజలో ఎంపీడీఓ వెంకట్ నరసయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు విలాస్ గైక్వాడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సాయిలు గొండ, నాగేష్ పటేల్



(కుర్లా ), ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు గాలేగావే అంజన్ మారొతి, గాలేగావే సునీత రాజు, గోరంచే విజయ లక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏడాది కాలంలో సుమారు 59 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేశా ము...





### దుర్గా నగర్ లో 50 లక్షలతో పార్కు శంకుస్థాపన

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నగరంలో అభివృద్ధి , మౌళిక వసతుల కల్పన ప్రణాళికాబద్ధంగా కొనసాగుతున్నదని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. పదిహేనవ ఆర్థిక సంఘం నిధులు రూ.50.50 లక్షలతో పలు పార్కుల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ అరుణశ్రీ తో కలిసి ఆయన 26 వ డివిజన్ దుర్గానగర్ పార్క్ వద్ద శిలా ఫలకం ఆవిష్కరించి శనివారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నగరాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఒక ముఖ్య నగరం గా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఏడాదికాలంలో నగరంలో సుమారు రూ.59 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి కాగా మరో రూ 100 కోట్ల పనులు వివిధ దశల్లో కొనసాగతున్నాయని అన్నారు. రూ 250 కోట్లతో ఎస్ టి పి లు నిర్మించడం జరుగుతున్నదని అన్నారు. సింగరేణి సంస్థ ద్వారా కూడా దాదాపు రూ 110 కోట్లతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. రూ 45 వేల కోట్ల విలువైన విద్యుత్ తదితర ప్రాజెక్టులు తీసుకురావడం జరిగిందని అన్నారు. నిర్లక్ష్యానికి గురయిన నగరాన్ని అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నామని అన్నారు. ఏ ఒక్క నగర వాసి ఈ ప్రాంతం విడిచి వలస ఫోకూడదనే లక్ష్యంతో పునర్నిర్మాణం చేపడుతున్నామని అన్నారు



అదనపు కలెక్టర్ , నగర పాలక సంస్థ కమీషనర్ అరుణశ్రీ మాట్లాడుతూ ప్రజల మానసికోల్లాసం,ఆహ్లాదం కొరకు దుర్గా నగర్ తో పాటు నగరంలోని ఏడు పార్కుల్లో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పార్కుల నిర్వహణ పాటు మరుగు దొడ్లు తదితర సౌకర్యాలు కల్పించే పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామన్, డి ఇ షాబాజ్, ఎ ఇ తేజస్విని , సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి, మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, దాసరి ఉమాదేవి సాంబమూర్తి, దుర్గానగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రాజేశ్వర్ రావు, నారాయణ, కాలనీ వాసులు బుచ్చిరెడ్డి , రవీందర్ రెడ్డి, దామోదరాచార్యులు, పి.శ్రీనివాస్, స్వామి గౌడ్ , దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చిగురు వెంకన్న



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మే-17(అక్షరం న్యూస్)**

ముస్తాబాద్ మండలము కొండాపూర్ గ్రామానికి చెందిన చిగురు వెంకన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య చేతులు మీదుగా ఉత్తర్వులు అందుకున్నారు గత కొంతకాలంగా బీసీ హక్కుల కోసం పనిచేస్తున్నందున వారి సేవలను గుర్తించి ఈ నియమకాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నీలం వెంకటేష్ , బీసీ యువజన సంఘం జిల్లపల్లి అంజి , జాతీయ కార్యదర్శి ఈడుగురాల సురేష్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలియజేసారు

## రాజివ్ యువ వికాసం"లోప్రాధాన్యత కల్పించాలని కోరుతూ.. ఎమ్మెల్యే మట్టా రాగమయి కి జర్నలిస్టులు వినతి..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 17 /తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ: రాజీవ్ యువ వికాస పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయికు తల్లాడ జర్నలిస్టులు వినతి పత్రం అందించారు. శనివారం ఎమ్మెల్యే రాగమయి నారాయణపురం వచ్చిన సందర్భంగా జర్నలిస్టులు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందించారు. తల్లాడ జర్నలిస్టులు రాజీవ్ యువ వికాసంలో దరఖాస్తు చేసుకున్నారని ప్రత్యేక చొరవ తీసుకొని దరఖాస్తు చేసిన విధంగా యూనిట్ లు మంజూరు చేసి జర్నలిస్టులను ఆర్థికంగా ఆదుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పరిశీలించి న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు గుడిపల్లి నారాయణ, దాసరి శ్రీనివాసరావు, మోదుగు జయరాజు, గొడ్ల బాబురావు, షేక్ మహారాజ్ (రోబో), గొడ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు మాజీ ఎంపీపీ కాంపల్లి రాము కుటుంబానికి రూ.5 లక్షల చెక్కును అందజేస్తున్న..

ఎమ్మెల్యే రాగమయి, డిఈ రాములు నాయక్
మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం..
సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్
విద్యుత్ షాక్ తో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్గ్రేషియా చెక్కు అందజేత..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 17/ తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ : మృతుల కుటుంబాలకు ఆర్థిక చేయూతనందిస్తూ అండగా ఉంటామని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. తల్లాడ నారాయణపురం లో గత కొన్ని నెలల క్రితం ఇంటి వద్ద కరెంట్ షాక్ గురై మాజీ ఎంపీపీ కాంపల్లి రాము మృతిచెందగా విద్యుత్ శాఖ నుండి మంజూరైన రూ.5 లక్షల చెక్కును శనివారం మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. మృతుడు రాము చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిఈ రాములు నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దివెల కృష్ణయ్య, సొసైటీ డైరెక్టర్ గోవిందు శీను,దుండేటి వీరారెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము, గుర్రం శ్రీను,జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కటిక కిరణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ యువజన మండల ఉపాధ్యక్షులు వారాల అజయ్, గుజ్జర్లపూడి చింటూ, అంజయ్య, ఎర్రి కృష్ణారావు, బుజ్జిబాబు, ఎక్కిరాల నాగేశ్వరరావు,తాళ్ల జోసెఫ్, మారెళ్ళ మల్లికార్జునరావు,కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ, పొట్టేటి జనార్దన్ రెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, తల్లాడ ఏఈ రాయల ప్రసాద్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి...

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 17 /తల్లాడ ( అక్షరంన్యూస్)**

సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులుశ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ తల్లాడ మండలంలోని గ్రామాల్లో పర్యటించి పలు శుభకార్యాలలో వివిధ కారణాలవల్ల ప్రమాదానికి గురైన కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఇలాంటి మహోన్నతమైన కార్యక్రమాలను చేపట్టిన సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత డాక్టర్ మట్టా రాగమయి కి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ కుమార్ కి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి , గంగదేవి పాడు సొసైటీ చైర్మన్ తుము వీరభద్రరావు, గుర్రం శ్రీను, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరికీ ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.



# ధాన్యాన్ని దళారులు కొనుగోలు చేసేలా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మే-17(అక్షరం న్యూస్)..**

కాంగ్రెస్ ప్రభుత్వం వడ్ల కొనుగోలు సెంటర్లను లేటుగా ప్రారంభించి దాదాపు 40 శాతం వరి ధాన్యాన్ని దళారులు కొనుగులు చేసేలా చేసిందని తద్వారా దళారి వ్యవస్థను ప్రభుత్వం ప్రోత్సహించిందని. కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, బీ ఆర్ ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు శీలం స్వామిలు అన్నారు. శనివారం ముస్తాబాద్ మండల కేంద్రం లోని టి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో పత్రిక సమావేశం లో మాట్లాడారు

. ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించిన నాటి నుండి రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటివరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేశారో, అలాగే ఎన్ని క్వింటాళ్ల ధాన్యానికి రైతులకు డబ్బులు చెల్లించారో అధికారికంగా చెప్పడంలేదని ఇందులో ఉన్న ఆంతర్యమేందో రైతులకు, ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

కొనుగోళ్లు ప్రారంభించిన మొదట్లో వడ్లను గోదాములకు తరలించారని, వాటి డబ్బులను సక్రమంగా రైతులకు చెల్లించడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారని, తర్వాత కొనుగోలు చేసిన వడ్లను రైస్ మిల్లులకు పంపారని ఆ లెక్కలు చెప్పాలని, ఇప్పటి వరకు జిల్లావ్యాప్తంగా ఎన్ని క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారో, అలాగే ఎన్ని క్వింటాళ్ల ధాన్యానికి రైతులకు డబ్బులు చెల్లించారో అధికారికంగా ప్రకటించాలని మరియు ఎన్ని క్వింటాళ్ల ధాన్యాన్ని గోదాములలో భద్రపరిచారో పూర్తి సమాచారాన్ని బహిర్గతం చేయాలని అలాగే రైతులందరికీ మూడు నాలుగు రోజులల్లో కొనుగోలు చేసిన వడ్లకు డబ్బులు చెల్లించాలని లేనిపక్షంలో రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఉద్యమిస్తుందని అన్నారు. ప్రతిరోజు సాయంత్రం కాగానే కురుస్తున్న వర్షాలకు ధాన్యం తడుస్తూ.. ఎండుతూ ఒక పక్క మొలకలువస్తూ రైతులు నష్టపోతున్న పరిస్థితి ఉందని, తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని ప్రతిగింజను కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వరిధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా రైతుల పరిస్థితి ఇలానే ఉందని అన్నారు.. వడ్ల కొనుగోలు బాధ్యతలు మహిళా సంఘాలకు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుందని సమస్యలు వచ్చిన దగ్గర ఎక్కడ కూడా ప్రభుత్వ పెద్దలు గాని కాంగ్రెస్ నాయకులు గాని వారికి అండగా లేరని, ఎవ్వరూ ముందుకు వచ్చి మాట్లాడే పరిస్థితిలేదని పైగా కొన్ని కొనుగోలు సెంటర్లలో కాంగ్రెస్ నాయకులు మహిళా సంఘాల



ప్రతినిధులను బెదిరింపులకు గురి చేస్తున్నారని మహిళలు బాధతో ఆవేదన చెందుతున్నారని అన్నారు. రైతుల గోస జూసి ఇకనైనా ప్రభుత్వము స్పందించి ధాన్యం కొలుగోళ్ల డబ్బులు రైతుల ఖాతాల్లో వేయాలని, నాలుగు రోజులల్లో మొత్తం ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేయాలని, మరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అధికారిక లెక్కలు చెప్పాలని లేనిపక్షంలో రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ అండగా ఉండి పోరాటం చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల నరసయ్య మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు ఎస్కే అన్వర్, యండి. జహంగీర్ నాయకులు కోడె శ్రీనివాస్, పల్లె సత్యం, కంచం నర్సింలు, శేఖర్ చారి, మొలిగె మహేందర్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై సీపీఐ (ఎం) సమరం..





**ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా...**
**భారీగా హాజరైన ప్రజలు.. వేలాదిగా దరఖాస్తుల సమర్పణ..**
**మూడు గంటల పాటు ధర్నా శిబిరం నుంచి కదలని బాధితులు..**
**సంక్షేమం, అభివృద్ధి ఫలాల కోసం డిమాండ్...**
**కార్పొరేషన్ అధికారులకు సీపీఐ (ఎం) డివిజన్ కమిటీ విజ్ఞప్తి..**
**సమస్యలు పరిష్కరించేంత వరకూ పోరాటం : పోతినేని.**
**పారదర్శకంగా పథకాలు వర్తించాలి..**
**నున్నా నాగేశ్వరరావు**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 17 (అక్షరంన్యూస్)

సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట శనివారం చేపట్టిన ధర్నా వేలాదిగా జనం పోటెత్తారు. సమస్యలు పరిష్కరించాలని ఎర్ర జెండాలు, ఫ్లకార్డులతో వివిధ పథకాల దరఖాస్తుదారులు సుమారు రెండువేల మందికి పైగా కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. మొత్తం

26 కు పైగా సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన ఈ ధర్నాలో ప్రధానంగా అర్హులకు ఇండ్ల స్థలాలు, రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం (రూ.5 లక్షల లబ్ధి) వర్తింపు, కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డుల్లో సవరింపు, కొత్త పింఛన్లు, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ. 2,500, మున్నేరు ఆర్సీసీ వాల్ నిర్మాణం వేగవంతం చేయటంతో పాటు నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పరిహారం చెల్లింపు, పలు కాలనీల్లో అంతర్గత రోడ్ల నిర్మాణం, రోడ్ల వెడల్పు, డ్రెయినేజీల నిర్మాణం, పారిశుధ్య చర్యల్లో మెరుగుదల, డంపింగ్ యార్డ్ తరలింపు, ఆరు గ్యారెంటీలు అమలు చేయాలనే పలు డిమాండ్లను అధికారుల ముందు ఉంచారు. దాదాపు మూడు గంటల పాటు ఈ ధర్నా కొనసాగినా... కార్పొరేషన్ అధికారులకు వినతి పత్రం ఇచ్చేంత వరకూ ఏ ఒక్కరూ కదలకపోవడం గమనార్హం. చివరకు నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ షఫీవుల్లాఖాన్ వచ్చి దరఖాస్తులు తీసుకోవటంతో పాటు సీపీఐ (ఎం) చేసిన సర్వేలో వెలుగు చూసిన సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అక్కడక్కడా పోలీసులు జనానికి ఆటంకాలు కలిగించినా వేలాదిగా తరలిరావడం చర్చనీయాంశంగా మారింది. సమస్యల తీవ్రతకు భారీగా తరలివచ్చిన జనమే నిదర్శనం అని సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రం అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం వ్యాఖ్యానించింది.

లి పోరాటాలతోనే సమస్యల పరిష్కారం: పోతినేని సుదర్శన్

ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, వివిధ పథకాల కోసం దరఖాస్తులు పెట్టడంతోనే ప్రభుత్వం కదలదని, పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో 10 ఏళ్లు సాగదీసిందని... ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాల కోసం అదే ధోరణి అవలంబిస్తోందని ఆరోపించారు. యర్రా శ్రీకాంత్, యర్రా శ్రీను, తదితరుల నాయకత్వంలో సీపీఐ (ఎం) చేసిన పోరాట ఫలితంగానే అనేక కాలనీలు ఆవిర్భవించాయన్నారు. అగ్రహారం కాలనీ మొదలు దానవాయిగూడెం కాలనీ వరకు.. శివాయిగూడెం దాకా సీపీఐ (ఎం) పోరాట ఫలితంగా ఏర్పాటు అయినవేనని గుర్తు చేశారు. పోరాడందే ప్రభుత్వాలు స్థలాలు ఇవ్వవు, పథకాలు అమలు చేయవని అన్నారు. పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు.

లి గత ప్రభుత్వాన్ని తిట్టడం కాదు.. ఆరు గ్యారంటీలు అమలు చేయాలి : నున్నా నాగేశ్వరరావు

గత ప్రభుత్వాన్ని తిట్టుకుంటూ పోతే సమస్యలు పరిష్కారం కావని, ఫోర్త్ సిటీ, మూసీ సుందరీకరణ, అందాల పోటీలకు ఉన్న డబ్బులు ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి లేవా? అని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు ప్రశ్నించారు. రెండు రోడ్లు... నాలుగు లైట్లు పెట్టి ఖమ్మాన్ని గొప్పగా అభివృద్ధి చేశామని గత పాలకులు చెప్పుకుంటున్నారని విమర్శించారు. 2000 డబుల్ ఇండ్లు బినామీలకు కేటాయించారని ఆరోపించారు. ప్రభుత్వ పథకాలు-స్థానిక సమస్యలపై సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ సర్వే నిర్వహించి, సమస్యల పరిష్కారం కోసం ధర్నా చేపట్టడం అభినందనీయమన్నారు. ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. పేదలకు ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు, పింఛన్ల పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని కోరారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇస్తామన్న రూ.2,500 అమలు చేయాలన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద గత ప్రభుత్వం ఇచ్చిన రూ.1.25లక్షలతో పాటు తులం బంగారం హామీ... హామీగానే ఉండిపోయింది అన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం... 500 రోజులైనా ఆచరణలో విఫలమైందన్నారు. కోసినా డబ్బులు లేవని ముఖ్యమంత్రి, ప్రభుత్వం చేతులెత్తటం అవమానకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం పేదల గురించి పట్టించుకోకుండా అందాల పోటీలు, సుందరీకరణల చుట్టూ తిరుగుతోందన్నారు. దరఖాస్తు పెట్టమంటారు... కార్డు ఇవ్వరు.. జనానికి ఓపిక నశిస్తోందన్నారు. కాంగ్రెస్ వాళ్లకు కాదు అర్హులందరికీ రాజకీయాలకతీతంగా పేదలకు స్థలాలు.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు పారదర్శకంగా ఉండాలన్నారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ లు, రోడ్లు, డ్రైన్లు తదితర నిర్మాణాల్లో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అవినీతికి తావు లేకుండా పథకాల అమలు చేయాలని కోరారు. మున్నేరు ఆర్సీసీ వాల్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు. తన డివిజన్ లోని వ్యవసాయ మార్కెట్ వెనుకాల ఇండ్లను తొలగించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రయత్నిస్తుండటం సరికాదని కార్పొరేటర్ యర్రా గోపి అన్నారు. మున్నేరు ఆర్సీసీ వాల్, తీగల వంతెన నిర్మాణాలతో ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పరిహారం ఇవ్వాలని కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు డిమాండ్ చేశారు.

కార్పొరేషన్ అధికారులు వచ్చి దరఖాస్తులు తీసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చేంతవరకు ధర్నా కొనసాగించారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు తుమ్మా విష్ణువర్ధన్ రెడ్డి, బండారు రమేష్, ఎంఏ జబ్బార్, ఎస్. నవీన్ రెడ్డి, తిరుపతిరావు, మీరా సాహెబ్, పి . రమ్య, భూక్యా శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ నాయకులు నాగుల్ మీరా, బోడపట్ల సుదర్శన్, ఉపేందర్, నాగసులోచన, వజినేపల్లి శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బషీర్, ఖమ్మం నగర కార్పొరేటర్లు ఎర్ర గోపి, ఎల్లంపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



## ధన్నూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ



**మద్నూర్ /మే 17 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

మద్నూర్ మండలం ధన్నూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కొరకు భూమి పూజ నిర్వహించడం జరిగిందని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేవిదాస్ పటేల్ తెలిపారు. శనివారం రోజున మంజూరైనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబంధిత అధికారి ఆధ్వర్యంలో ఇంటి నిర్మాణం కొరకు మొగ్గు వేసి ఇంటి నిర్మాణం పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు సహకారం తో గ్రామ అభివృద్ధి కలిసి కట్టుగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నేర వేర్చడం జరుగుతుందని తెలిపారు. పేదల ఇంటి కళ కాంగ్రెస్ ప్రభుత్వ హాయం ఎమ్మెల్యే కాంతారావు ఆధ్వర్యంలో జరగడం అయన అభివృద్ధి కు నిదర్శనం అనీ తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టుతున్న కుటుంబ సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎమ్మెల్యే కు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో దేవిదాస్ పటేల్, మనోహర్, ప్రకాష్, డి. రాజ్ కుమార్, పాండురంగ్, రంజిత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమతా గ్రంథాలయాన్ని సందర్శించిన యుపిఎస్ దుర్గయ్యపల్లె హెచ్ఎం



**జ్యోతి నగర్ఎ న్టిపిసి, మే 17: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ మూడవ డివిజన్ ఎన్ టి పి స అన్నపూర్ణ కాలనీలో దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు ప్రారంభించిన సమతా గ్రంథాలయాన్ని శనివారం నాడు యుపిఎస్ దుర్గయ్య పల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక తమ పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయునిలతో సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని పుస్తకాలను వీక్షించి పుస్తక పఠనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమతా గ్రంథాలయంలో బాలలకోసం నీతి కథల పుస్తకాలు, టేబుల్స్, ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలు, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ పుస్తకాలు, మహనీయుల జీవిత చరిత్రలకు సంబంధించిన పుస్తకాలు, భారత రాజ్యాంగం మొదలైన పుస్తకాలు ఉన్నాయి .చాలా సంతోషమనిపించింది, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల- నగేష్ లు చేస్తున్న సేవలకు అభినందనలు. గ్రంథాలయాల్లో ఎక్కువ సమయం గడిపిన వారు సమాజంలో ఉన్నత స్థానం చేరే అవకాశం ఉంది. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రోజులో సుమారు 18 గంటలు గ్రంథాలయంలో గడిపి ప్రపంచ మేధావిగా గుర్తించబడి భారత రాజ్యాంగాన్ని మనకు అందించారు. విద్యార్థులు, యువత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. . ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న వారు గ్రంథాలయాలను వాడుకొని పరీక్షల్లో విజయం సాధించాలన్నారు. సమతా గ్రంథాలయానికి మా వంతు కొన్ని పుస్తకాలను డొనేట్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుపిఎస్ దుర్గయ్యపల్లె పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బేబీ రాణి, శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మండల కార్యదర్శిగా కావటి యాదగిరి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/ ( అక్షరం న్యూస్)మే 17:**

సిపిఐ మండల కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన కావటి యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని కంచనపల్లి గ్రామంలో శనివారం జరిగిన సిపిఐ పార్టీ మండల నూతన కమిటీ ఎన్నికల కార్య క్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్. రాజారెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. మండల కార్యదర్శిగా కావటి యాదగిరి, సహాయ కార్యదర్శిగా కందుకూరి మల్లేషం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కమిటీ సభవ్యాలుగా పసుల డానియేల్, మడికంటి సోమయ్య, గుండ్ల మురళి, ముప్పిడి ఎల్లయ్య, ఉడుముల జయమ్మ, తూడి శ్రీనివాస్, సాదం అశోక్ కాగితాల రాములు, పండుగ మల్లేషం, బిర్రు నాగేశ్వర రావు, కోమటిరెడ్డి నర్సిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కావటి యాదగిరి మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడానికి రాజీ లేని పోరాటాలు చేస్తూ అంకిత భావం తో కృషి చేస్తానని అన్నారు.

# జిల్లా అభివృద్ధికి సహకరించాలి

**కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**

**భద్రాద్రి కొత్తగూడెం మే 17 (అక్షరం న్యూస్)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. జిల్లాలో విద్యుత్ ఉప కేంద్రాలు, కార్యాలయాల శంకుస్థాపన మరియు హై లెవెల్ బ్రిడ్జిల ప్రారంభోత్సవ శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క మల్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐడి ఓ సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ. జిల్లాను అభివృద్ధి పదంలో నిలిపేందుకుగాను ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కొత్తగూడెం జిల్లా అన్ని వనరులు పుష్కలంగా ఉన్నాయని జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు గాను పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసి ఉన్నదని వాటిని ఉప ముఖ్యమంత్రి కి వివరించారు. జిల్లాలో అటవీ భూమి అధికంగా ఉందని, పర్యాటకంగా అభివృద్ధిపరిచేందుకుగాను జిల్లాలో జూ పార్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ఎయిర్పోర్ట్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా జిల్లాలో పాస్ పోర్ట్ ఆఫీస్, ముర్రేడు వాగు రిటర్నింగ్ వాల్ల నిర్మాణం, కొత్తగూడెంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద క్రీడా మైదానం జిల్లాలో 25 ఎకరాలలో ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఉన్నటువంటి పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని , కేటీపీఎస్ లో ఉన్నటువంటి 24 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులైజేషన్ చేయాలని మిగతా కార్మికులకు ఐడి కార్డులు అందజేయాలని ఆయన కోరారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం ప్రజలకు పలు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తుందని, వాటితోపాటు జిల్లా అభివృద్ధికి అవసరమైన అన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు

## బాసర ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ సంజీవ్ పై దాడి తీవ్రంగా ఖండిస్తున్నాం

**-దాడి చేసిన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి**

**- టిబిఎస్ఎస్ఎస్ రాష్ట్ర కోశాధికారి డాక్టర్ సముద్రాల డిమాండ్**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 17 అక్షరం న్యూస్:** నిర్మల్ జిల్లాలోని పవిత్ర బాసర ఆలయ ప్రధానఅర్చకులు బ్రహ్మశ్రీ సంజీవ్ పై జరిగిన దాడిని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య (టిబిఎస్ఎస్ఎస్) పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ సంఘ రాష్ట్ర కోశాధికారి డాక్టర్ సముద్రాల విజయసారధి తెలిపారు. దైవసేవలో నిమగ్నమైన బ్రాహ్మణ పూజారి సంజీవ్ పై దాడి చేయడం అమానుషమని, మరొక మారు ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వాన్ని కోరారు. ఈ దాడికి సంబంధించిన పూర్వపరాలు పరిశీలించి పూర్తి సమాచారాన్ని తెలుసుకొని అర్చకులపై దాడి చేసిన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని డాక్టర్ సముద్రాల విజయసారథి కోరారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**– ఆర్జి-3 ఓసిపి 2 ఫిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 17 అక్షరం న్యూస్:** నేడు సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ 3 ఓసిపి 2పిట్ సెక్రెటరీ రామిండ్ల మనోహర్ అన్నారు. పెద్దపెల్లి మంచిర్యాల జిల్లాల నిరుద్యోగ యువతీ యువకుల కోసం సింగరేణి సంస్థ రామగుండం 1, 2,3, ఏరియాల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాను గోదావరిఖని పట్టణంలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నేడు 18 వ తేది ఆదివారం ఉదయం 8 గంటల నుండి నిర్వహిస్తున్నట్టు తెలిపారు అలాగే 18 నుండి 30 ఏళ్ల లోపు ఉండి ఏడవ తరగతి నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు అర్హులు అని తెలిపారు. ఆసక్తిగల నిరుద్యోగ యువతీ యువకులు ఆన్లైన్ లేదా ఆఫ్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు ఇదే నిరుద్యోగులకు ఎంతో మేలు చేసే విధంగా సింగరేణి చర్యలు తీసుకుంటుంది కావున నిరుద్యోగ యువతి యువకులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలనిపిలుపునిచ్చారు..

## వ్యాయామం చెయ్యండి -ఆరోగ్యంగా ఉండండి

**- జి.యం లు**



రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 17 అక్షరం న్యూస్:

ప్రతి రోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. శనివారం ప్రపంచ రక్తపోటు దినోత్సవం పురస్కరించుకొని జి.యం. కార్యాలయం నందు నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, విశిష్ట అతిథిగా హెచ్.ఆర్.డి జనరల్ మేనేజర్ గుంజపడుగు రఘుపతి హాజరై ప్రారంభించారు. ముందుగా రక్తపోటుపై అవగాహన కల్పించేందుకు ముద్రించిన కర పత్రాలను ఆవిష్కరించి, ఉద్యోగులకు అందజేశారు. అనంతరం సెంటినరీ కాలనీ డిస్పెన్సరీ విభాగాధిపతి డాక్టర్ కల్యాణ చక్రవర్తి ఆధ్వర్యంలో జి.యం. కార్యాలయంలో

పని చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు బి.పి, షుగర్ పరీక్షలు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ నిర్ణీత కాల వ్యవధిలో వైద్య పరీక్షలు చేయించుకుంటూ, వైద్యుల సలహా మేరకు ఆహార అలవాట్లు పాటిస్తూ, వారు సూచించిన విధంగా ఔషధాలు వాడాలని కోరారు. ఆరోగ్యపరంగా ఏవైనా సమస్యలు తలెత్తితే నిర్లక్ష్యం చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. అలాగే ప్రతిరోజు 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం, పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవడం, చెడు అలవాట్లకు దూరంగా ఉండడం లాంటి ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్ కుమార్, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం కార్యదర్శి గ్రంధి శ్రీనివాసరావు, ఎస్వోటుజియంలు బండి సత్యనారాయణ, బి.వి.సత్యనారాయణ, విభాగాధిపతులు పి.శ్రీనివాసులు, రామ్మోహన్, కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, నాగేశ్వరరావు, సుధాకర్, ఐలయ్య, డాక్టర్ రామకృష్ణ, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి



**పెద్దపల్లి రూరల్ మే 17 అక్షరం న్యూస్బీ** పెద్దపల్లి మండలం బొంపల్లి మేరపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తో బోయిని ఎల్లయ్య సన్న బాలయ్య రైతుకు సంబంధించిన 90 వేల విలువచేసే గేదె మృత్యువాత పడింది. విద్యుత్ తీగలు తగలడంతో ఈ ప్రమాదం సంబంధించినది

# మాట తప్పితే కోర్టుకీడుస్తం

**- మరమ్మత్తు పనులు నాణ్యతగా చేయాలి - పాడైన వస్తువులు కొత్తవి కొనివ్వాలి**

**- నాగేపల్లి సీ బ్లాక్ ప్రమాదంలో ఉంది సింగరేణి సేకరించాలి**

**- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యానారాయణగౌడ్, రైతుబంధు అధ్యక్షుడు కుమార్యాదవ్, తాజామాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 17 అక్షరం న్యూస్:** సింగరేణి బ్లాస్టింగ్ విధ్వంసంతో నాగేపల్లిలో దెబ్బతిన్న ఇండ్లను పూర్తి స్థాయిలో సర్వే చేసి మరమ్మత్తు పనులను నాణ్యతగా చేపట్టాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, రైతుబంధు అధ్యక్షుడు మేదరవేని కుమార్యాదవ్, తాజామాజీ సర్పంచ్ కొండవేన ఓదెలులు డిమాండ్ చేశారు. శనివారం దెబ్బతిన్న ఇండ్లను, సింగరేణి మరమ్మత్తు చేపట్టిన ఇండ్లను పరిశీలించిన వారు అనంతరం విలేకరులతో మాట్లాడారు. బ్లాస్టింగ్ విధ్వంసం జరిగిన రోజున బాధితులకు న్యాయం జరుగాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గ్రామస్థులంతా రోడ్డెక్కి దిగ్బంధం చేస్తే పోలీసు అధికారులు సింగరేణి ఆర్జీ-3 జీఎం సుధాకర్రావును తీసుకువచ్చి హామీ ఇప్పించారని తెలిపారు. అందులో భాగంగా తప్పంతా తమదే అని క్షమించమని కోరడంతో పాటు దెబ్బతిన్న ఇండ్లన్నింటిరీ మరమ్మత్తు చేపడుతామని, ఒక రేకు పగిలితే మొత్తం రేకులు కొత్తవి వేసి మరమ్మత్తు చేయడంతో పాటు దెబ్బతిన్న వస్తువులను కొత్తవి కొనిస్తామని మాటిచ్చారన్నారు. కానీ ప్రస్తుతం మరమ్మత్తు పనులు నాసిరకండా ఉంటున్నాయని, దెబ్బతిన్న వాటి స్థానంలో మాత్రమే కొత్తవి వేస్తామని కొర్రీలు పెడుతున్నారని వారు ఆరోపించారు. పాడైన ఎలక్ట్రానిక్ వస్తువులను సైతం కొత్తవి కాకుండా రిపేర్ చేయిస్తామంటున్నారని మాట తప్పితే కోర్టుకీడుస్తామని హెచ్చరించారు. జీఎం హామీ ఇచ్చిన రోజున నాగేపల్లి గ్రామ ప్రజలు మంచితనంతో జీఎంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేయాలని కోరలేదని, కానీ జీఎం మాత్రం మాట నిలబెట్టుకోకుండా బేరాలు అడుతున్నారని, ఇలాగే పూర్తి స్థాయిలో నాణ్యతగా మరమ్మత్తులు చేపట్టడంతో పాటు వస్తువులు కొత్తవి కొనివ్వకపోతే సింగరేణిపై కోర్టులో ప్రైవేట్ కేసు వేసి క్రిమినల్ కేసు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా కాలువ మళ్లింపు పనులను తక్షణం నిలిపివేయాలని, సీ బ్లాక్ ప్రమాదంలో ఉంది కాబట్టి సింగరేణి సీ బ్లాక్ను సేకరించి సీ బ్లాక్ ప్రజలకు పునరావాసం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. బాధ్యతంతా నాదే అని వ్యక్తిగతంగా హామీ ఇచ్చిన ఏసీపీ రమేష్ ఈ పనులన్నీ పూర్తయ్యే వరకు తన బాధ్యతను గుర్తుంచుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ సెంటినరీకాలనీ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, నాయకులు వేగోలపు శ్రీనివాస్, చిట్టెంపల్లి అనిల్, కొండవేన ప్రభాకర్, కొండవేన సుధాకర్, పోలు సంతోష్, చంటి, సంతు, మల్యాల సారయ్య, మల్యాల బాపు, కలవేన వెంకటేష్, మల్యాల శ్రీనివాస్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలకు తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక గుర్తింపు

**.. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఎంవోయు పత్రం**

**... స్వీకరించిన కళాశాల డైరెక్టర్ ఎడవల్లి నవత**



**పెద్దపల్లి ప్రతినిధి మే 17 అక్షరం న్యూస్** కళాశాల యొక్క 26 సంవత్సరాల అనుభవం బీటెక్ ఎంటెక్ ఎంబీఏ డిప్లమా లో ఉన్న ఎమర్జింగ్ కోర్సులు కళాశాల మౌలిక వసతులను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో పెద్దపెల్లి జిల్లాలో వీ హబ్ నైపుణ్య కేంద్రాన్నిఏర్పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం శనివారం హైదరాబాదులో జరిగిన ప్రత్యేక కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి కళాశాల డైరెక్టర్ ఎడవల్లి నవతకి ఎంఓయువు పత్రాన్ని అందజేశారు.తమ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించే నైపుణ్య కేంద్రంలో రాబోవు విద్యా సంవత్సరంలో చేరే విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక కోర్సులు సెమినార్లు వర్క్ షాప్ లు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాములు ప్రత్యేక వ్యక్తిత్వ వికాస తరగతులు నైపుణ్య వికాస తరగతులు క్యారియర్ డెవలప్మెంట్ తరగతులు జరుగుతాయని తెలిపారుకళాశాల చైర్మన్ ఎడవల్లి నవీన్ కుమార్ గారు మాట్లాడుతూ గత 26 సంవత్సరాలుగా ఎప్పటికప్పుడు ఎమర్జింగ్ కోర్సులు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్న కోర్సులను ప్రవేశపెట్టడంలో ఉత్తర తెలంగాణలోనే మొట్టమొదటిగా ఉంటుందని తెలిపారు గతంలో మైనింగ్ మెకానికల్ అగ్రికల్చర్ కోర్సులను ప్రవేశపెట్టి కొన్ని వేల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును అందించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు ప్రస్తుతం ఐటి సాఫ్ట్వేర్ ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ డేటా సైన్స్ సైబర్ సెక్యూరిటీ లాంటి కోర్సులను మొట్టమొదటిగా ప్రవేశపెట్టి గత ఐదు సంవత్సరాలుగా ఈ ప్రాంత విద్యార్థులకు తమ ముంగిట్లో నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారుకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తొడుపునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాల నైపుణ్యాన్ని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు కళాశాలకు ప్రత్యేక గుర్తింపునిచి వీహబ్ కేంద్రాన్ని తమ కళాశాలలో ఏర్పరచినందుకు చాలా గర్వంగా ఉంది అని తెలిపారు.ఈ ప్రాంత విద్యార్థులు ఈ సదుపాయాలను ఉపయోగించుకోవాలని సూచించారు నూతనంగా ఇంజనీరింగ్ లో చేరబోవు విద్యార్థులు కళాశాల యొక్క అనుభవం బీటెక్ ఎంటెక్ ఎంబీఏ కోర్సులు ప్రభుత్వం నిర్ణయించిన కళాశాల యొక్క ట్యూషన్ ఫీజు మౌలిక వసతులు చూసుకొని కోర్సులను కళాశాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.కళాశాలలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పరిచి కళాశాల యొక్క అధ్యాపకులు టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులుతమ కళాశాలకు ప్రత్యేక గుర్తింపుని ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు తెలంగాణ రాష్ట్రంలోని అతి కొద్ది కళాశాలలకు ఈ గుర్తింపు లభించినట్టు తెలిపారు

## రైల్వే గూడ్స్ పార్సిల్ సర్వీసును కొనసాగించాలి

**ఎన్నో సంవత్సరాలుగా నుంచి ఉపాధి పొందుతున్నాం**

**పార్సల్ సర్వీస్ రద్దు చేస్తే హమాలీల కుటుంబాలు రోడ్డున పడుతాయి**

**గూడ్స్ పార్సెల్ సర్వీస్ కొనసాగించి రైల్వే గుడ్ షెడ్ హమాలీలను ఆదుకోవాలి**

**దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కి వినతిపత్రం అందజేత**



**పెద్దపల్లి టౌన్ మే 17 అక్షరం న్యూస్** పెద్దపల్లి రైల్వే స్టేషన్ నుండి సుదూర ప్రాంతాలకు ప్యాసింజర్ రైళ్లలో ఎగుమతి దిగుమతి రవాణా చేసే మోటార్ సైకిల్ స్వీట్లు కూలర్ మెటీరియల్ చేపలు రొయ్యలు మొదలగునవి భద్రత లేదనే సాకుతో గూడ్స్ పార్సెల్ రవాణా సర్వీస్ నిలిపివేయగా పెద్దపల్లి రైల్వే స్టేషన్లో గూడ్స్ పార్సిల్ సర్వీస్ ను యధావిధిగా కొనసాగించి గూడ్స్ షెడ్ హమాలి కార్మికులను ఆదుకోవాలని రైల్వే అమాలి కోపరేటివ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జంగా సంపత్ యాదవ్ శనివారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ ని కలిసి గూడ్స్ షెడ్ హమలి కార్మికుల పలు సమస్యలపై మెమోరాండం అందజేశారు పెద్దపల్లి రైల్వే స్టేషన్ లో గత 60 సంవత్సరాల క్రితం నుంచి రైళ్లలో పప్పులు ఉప్పు ఉల్లిగడ్డలు చక్కెర మిర్చి రొయ్యలు మోటార సైకిల్స్ తడకలు డాలలు మొదలగును వాటిని రైళ్లలో ఎగుమతి దిగుమతి గూడ్స్ పార్సెల్ చేస్తూ తాత తండ్రుల నుంచి నేటి వరకు ఉపాధి పొందుతున్నారని కానీ గత కొద్ది రోజుల క్రితం పెద్దపల్లి రైల్వే స్టేషన్ లో గూడ్స్ పార్సిల్ రవాణా రద్దు చేసినట్లు ఆలస్యంగా అధికారులు పేర్కొన్నారని గూడ్స్ పార్సిల్ సర్వీసును యధావిధిగా కొనసాగించి కార్మికులను ఆదుకోవాలని కోరారు పెద్దపల్లి జిల్లాలోని ప్రజలు అవసరాల దృష్ట్యా హైదరాబాద్ నాగపూర్ తిరుపతి తదితర ప్రాంతాలకు వస్తువులను పార్సిల్ చేయుటకు పెద్దపల్లి రైల్వే గూడ్స్ పార్సిల్ అనుకూలంగా ఉండేదని కానీ ఇప్పుడు రామగుండం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని జిల్లా ప్రజల అవసరాల నిమిత్తం గూడ్స్ పార్సిల్ సర్వీసును కొనసాగించాలని నాయకులు, వ్యాపారులు ప్రయాణికులు ఇప్పటికే పలుమార్లు అధికారులకు విన్నవించారని పేర్కొన్నారు రైల్వే గూడ్ షేడ్ హమలి కార్మికుల సౌకర్యార్థం రైల్వే వారు విశ్రాంతి భవనం నిర్మించారని కానీ సరైన నీటి సౌకర్యం కల్పించలేదని త్రాగునీటి సౌకర్యం అసలే లేదని కార్మికుల సైకిల్లు మోటార్ సైకిల్ లకు రక్షణ లేకపోగా ఎండలోనే ఉంటున్నాయని హమాలి విశ్రాంతి గది వెనకాల డ్రైనేజీ నీళ్లతో దుర్గంధం వెదజల్లుతూ కార్మికులు భోజనం చేయడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని కావున హమాలీ కార్మికులకు కనీస సౌకర్యాలైన నీరు త్రాగునీరు వెహికల్ స్టాండ్, సౌకర్యాలు కల్పించాలని దుర్గంధం పెద్ద చదువుతున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు హమాలీల విశ్రాంతి భవనం ముందు ఆహ్లాదకరంగా గ్రసరి నాటారని, కానీ సరైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయకపోవడంతో పందులు కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని చీకటి అయిందంటే మందుబాబుల ఆగడాలు ఎక్కువ అవుతున్నాయని రానున్న రోజులలో ఆసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారే అవకాశాలు ఉన్నాయని కావున విశ్రాంతి భవనం ముందు గ్రసరికి సరియైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రైల్వే హమాలి సంఘం డైరెక్టర్లు చిట్టవేణి మోహన్ చిట్టవేణి శ్రీశైలం దాగేటి రవి పాలేటి వెంకటేష్ దాగేటి శ్రీనివాస్ బ్యాచ్ పెద్దమనుషులు రాజేశం సంపత్, రాజ్ మార్ రాజు రాజేందర్ పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రామగుండం రైల్వే డిపో అధికారులకు సిఐటియు సత్కారం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 17 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
రామగుండం రైల్వే డిపోకు క్రొత్తగా వచ్చిన అధికారి పాండు(ఎస్ ఎస్ ఈ) కి, బదిలీ పై వెళుతున్న ఎస్ఎస్సి పాపారావు కు తెలంగాణ రైల్వే కాంట్రాక్టు క్యాజువాల్ %డ% ఆధర్ ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం పుష్ప గుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు. ఇప్పటివరకు రామగుండం రైల్వే డిపో సి అండ్ డబ్ల్యు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి సహకరించిన పాపారావు కి కృతజ్ఞతలు తెలియజేస్తూ కొత్తగా వచ్చిన పాండు కి అభినందనలు తెలియ జేస్తూ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి సహకారం అందించవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు ఏం రామాచారి, ముఖ్య సలహాదారు %చీ. %బిక్షపతి అధ్యక్షులు మాచర్ల అశోక్, ఉపాధ్యక్షులు ఎండి యాసిన్, కోశాధికారి కే తిరుపతి, మరియు సరళ, ప్రదీప్, తాజ్ బాబా, వినోద్, అమృత పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు చక్కని అవకాశం జాబ్ మేళా - ఆర్జి-3 జి యం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 17 అక్షరం న్యూస్ :**
మెగా జాబ్ మేళా నిరుద్యోగ యువతీ యువకులకు చక్కని అవకాశమని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. బుధవారం జి.యం. కార్యాలయం నందు వివిధ గనులు, విభాగాధిపతులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నిరుద్యోగ యువతీ, యువకుల కోసం సింగరేణి సంస్థ రామగుండం-1, 2, 3 ఏరియాల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాను గోదావరిఖని పట్టణంలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తేది 18 మే 2025, ఆదివారం నాడు ఉదయం 8 గంటల నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోపు గల, 7 వ తరగతి నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు అర్హులని, ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు ఆన్ లైన్లో లేదా ఆఫ్ లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో సుమారు వందకు పైగా కంపెనీలు పాల్గొని సుమారుగా మూడు వేలకు పైగా ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలియజేశారు. తదుపరి రామగుండం-3 ఏరియాలో ఈ వారంలో ప్రారంభించనున్న స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి తగిన ఏర్పాట్లు త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఫైనాన్స్ ఏజియం పి.శ్రీనివాసులు, ఇంచార్జ్ ఎస్వోటుజియం బి.వి.సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, పి.రాజారెడ్డి, బి.సుదర్శనం, బి.రాజేంద్ర కుమార్, నాగేశ్వరరావు, సుధాకర్, కళ్యాణ్, సుజిత్, షబ్బీరుద్దీన్, ఆర్.రాజేశ్వరి, గుర్రం శ్రీహరి, శ్యామల, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దీవించయ్యా.. ముక్తేశ్వరా..

## సరస్వతీ నది పుష్కరాల్లో పుణ్యస్నానమాచరించిన రాష్ట్ర మంత్రి తుమ్మల, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ..





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 17 (అక్షరంన్యూస్)**
భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో సరస్వతీ నది పుష్కరాలను పురస్కరించుకుని.. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి .. శనివారం ఆ ప్రాంతానికి వెళ్లి సరస్వతి నదికి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ పుణ్యస్నానం ఆచరించారు. ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని.. భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో.. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు హెలికాప్టర్ లో బయలుదేరి వచ్చారు.

# కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను పారదర్శకంగా అమలు చేయాలి

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ బి.రమాదేవి -పెద్దపల్లి లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ 2 వ మహాసభలు



పెద్దపల్లి టౌన్ మే 17 అక్షరం న్యూస్
పెద్దపల్లి లోని ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా 2 వ మహాసభలు జరిగాయి ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య అధ్యక్షతన జరిగింది సమన్వయ కర్తగా గాండ్ల మల్లేశం వ్యవహారించాడు వక్తలుగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ మంథని సంజీవ రావు పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి లు మాట్లాడారు తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ బి.రమాదేవి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కమిటీ సింగరేణి ఓపెన్ కాస్ట్ ల విధ్వంసానికి వ్యతిరేకం గా ఇటుక బట్టీలలో ఒరిస్సా కార్మికుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా దళితులపై మైనారిటీ వర్గాల పై దాడులకు వ్యతిరేకంగా రాజ్య హింస కు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిందని అన్నారు నాయకులు కామ్రేడ్ బెల్లి లలిత మద్దిలేటి నల్ల వసంత్ ఆకుల భూమన్న గద్దర్ అమరత్వం తో ప్రజా ఉద్యమాలు ఉధృతంగా జరిగాయన్ని అన్నారు 1947 లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తెలంగాణ కు రాలేదని సాయుధ పోరాటాల వల్లనే నైజం నుండి ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నారని 1969 లో 370 మంది ఉద్యమకారులు అమరత్వం చెందారని అన్నారు 2004 లో శాంతి చర్చలు జరిగాయని వరంగల్ ప్రణయ్ భాస్కర్ తెలంగాణ గురించి మాట్లాడితే చంద్రబాబు నోరు మూపించే ప్రయత్నాలు చేసాడని తెలంగాణ గురుంచి మాట్లాడితే ప్రజా కళా సమితి ద్వారా ప్రజా సమస్యలపై పాట పాడినందుకు బెల్లి లలిత క్కను 17 ముక్కలుగా నరికి చంపారని అన్నారు గద్దర్ ను పోలీసు కాల్పులతో ఉద్యమం నుండి దూరం చేసే ప్రయత్నాలు ప్రభుత్వాలు చేశాయని అన్నారు ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో జనసభ ఏర్పడిందని ఆ నాయకత్వాన్ని ప్రభుత్వం భయభ్రాంతులకు గురిం చేసిం దని అన్నారు హైదరాబాద్ ను ఫ్రీ జోన్ గా చేయాలనీ ప్రభుత్వం భావించినప్పుడు గద్దర్ పిలుపుతో ఐక్య కార్యాచరణ ఉస్మానియా విద్యార్థులు చలో అసెంబ్లీ పిలుపు తో తెలంగాణ ఏర్పాటు కు మార్గం సులభమైందని అన్నారు ఈ క్రమంలో డిశంబర్ 10 నా తెలంగాణ ప్రజా ఫ్రంట్ ప్రజా స్వామిక తెలంగాణ నినాదం తో ఆవిర్భావించిందని ఆమె అన్నారు కోదండరాం ఆధ్వర్యంలో జేఏసీ ఏర్పడ్డ ప్రజలు టీపీఫ్ వెనకనే ఉన్నారని ఆమె అన్నారు వరంగల్ డిక్లరేషన్ లో దళితులకు మూడు ఎకరాలు భూమి పంపిణీ చేయాలనీ గిరిజనులు సాగుచేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఓపెన్ కాస్ట్ లను రద్దు చేయాలనీ రైతులు కౌలు రైతులు మహిళలు విద్యార్థులు అసంఘటీత కార్మికులు ఎదురుకొంటున్న సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తున్న క్రమంలో 22 ప్రజా సంఘాలతో పాటు తెలంగాణ ప్రజా ఫ్రంట్ పై నిషేధం విధించిందని అన్నారు ఈ సందర్భంగా సభలో కింద తీర్మాణాలను ప్రతిపాదించారు.

1కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను ఎత్తివేయాలని మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి 2 తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను అమలు చేయాలి 3 కాల్వ శ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామం లో అన్యాక్రాంతం అయినా ప్రభుత్వ భూములను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలి. 4 ఓపెన్ కాస్ట్ లని రద్దు చేసి ఉపరితల గనులను పునారుద్దరించాలి 5 పెద్దపల్లి జిల్లా లో శ్రమ దోపిడీకి గురవుతున్న ఇటుక బట్టి కార్మికులు ఎదుర్కొంటున్నా సమస్యలను పరిష్కరించాలి అవినీతి అక్రమణలపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు జిల్లా మహాసభల సందర్భంగా జిల్లా కమిటీ ని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా గుమ్మడి కొమురయ్య ప్రధాన కార్యదర్శిగా పులిపాక రవీందర్ ఉపాధ్యక్షులుగా గాండ్ల మల్లేశం సభ్యులుగా రాజు అంజన్న సుధాకర్ లను ఎన్నుకున్నారు ఈమహాసభల కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి రైతు సంఘం నాయకులు ముడిమడుగుల మల్లన్న, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రవి విరసం కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్, ఎరుకల రాజన్న జైపాల్ సింగ్ పీక కిరణ్ పుల్ల సుచరిత శ్రీపతి రాజగోపాల్ గూళ్ల రాజు బత్తారి ఆంజనేయులు పొన్నం రాజమల్లయ్య సుధాకర్ సరేందర్ రామిళ్ల బాపు గట్టన్న జగన్ బండి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

## గత పదేళ్ల పాలనలో బీ ఆర్ఎస్ సర్కార్ చేసింది శూన్యం..

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర మంత్రి తుమ్మల, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 17 (అక్షరంన్యూస్)**
కొత్తగూడెం: రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం కొత్తగూడెంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో శ్రీనివాస కాలనీ, పాండురంగా పురం ప్రాంతాలకు సంబంధించిన 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత పాల్వంచ మండలం యానంబైల్ వద్ద రాజాపురం- ఉలవనూరు గ్రామాల మధ్య కిన్నెరసాని నదిపై హై లెవెల్ బ్రిడ్జిని ప్రారంభించారు. పాల్వంచ మండలం సోములగూడెం కొత్త బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడారు.
ప్రసంగాల్లోని ప్రధాన అంశాలు ఇలా.. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత.. రెండో పెద్ద పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెం ను మరింత అభివృద్ధి చేసుకుందాం సింగరేణి, కేటీపీఎస్, అనేక ప్రతిష్టాత్మక పరిశ్రమలు, దక్షిణ అయోధ్య క్షేత్రం భద్రా చలం పుణ్యక్షేత్రం ఉన్న.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విమానాశ్రయం తీసుకొచ్చేందుకు విశేష కృషి చేస్తాం... తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని అందుకునే శక్తి దేశంలో ఏ రాష్ట్రానికి లేదుపదేళ్లు ప్రజలు అధికారం ఇస్తే ఫామ్ హౌస్ లో పడుకొని, ప్రజల సొమ్ము దుబారా చేసి ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ఎదుగుదల చూడలేక అడ్డగోలుగా మాట్లాడే బీఆర్ఎస్ వారికి..అభివృద్ధి తోనే సమాధానం చెబుతాంగిరిజనులు ఆత్మగౌరవంతో బతికేలా, అడవి నష్టపోకుండా ఉండేలా ఇందిరా సౌర జల వికాసాన్ని ప్రారంభిస్తున్నాం.. గిరిజనులపై ఒక్క రూపాయి భారం లేకుండా ఈ పథకం కోసం రూ. 12,500 కోట్లు ఖర్చు చేయబోతున్నాం ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే లేనంత విద్యుత్ డిమాండ్ వచ్చినప్పటికీ చిన్న అంతరాయం లేకుండా రికార్డు స్థాయిలో విద్యుత్ సరఫరా చేశాము
ప్రాజెక్టుల నుంచి సాగునీటి కాలువలకు భూ సేకరణ చేస్తాం.. కాలువలు లేకుండా ప్రాజెక్టులు కట్టినా వృధా..రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పక్కా ప్రణాళికతో ముందుకు పోతోంది
గోదావరి నదిపై నావిగేషన్ కు అధ్యయనం చేయిస్తారు.





# ఇంటర్మీడియట్ పరీక్ష విధులు రెమ్యూనరేషన్ పెంచాలి..

## ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కి టిజి జె ఎల్ ఏబి475 ఏఎస్ఎస్ఎన్ , వినతి పత్రం..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 17 /వైరా (అక్షరంన్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 22 నుంచి నిర్వహించే ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష విధులు నిర్వహించే వారికి రమ్నరేషన్ పెంచాలని , శనివారం తెలంగాణ ఇంటర్ బోర్డు కార్యదర్శి శ్రీ కృష్ణ ఆదిత్య ఐఏఎస్ కి ,ఆన్లైన్లో వినతి పత్రం పంపించినట్లు తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ -475, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ వస్కుల శ్రీనివాస్ ,డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ తెలిపారు. ఈనెల 22 నుంచి 29 వరకు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఎగ్జామ్స్ ను తెలంగాణ ఇంటర్ బోర్డు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుందని, సుమారు 5 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షల రాయటం జరుగుతుందని, అయితే ఈ విధులు నిర్వహించే వారికి గత మూడు సంవత్సరాలుగా రెమ్యూనరేషన్ ప్రస్తుతం ఉన్న వాటిని చెల్లిస్తున్నారని, మూడు సంవత్సరాలకొకసారి రెమినరేషన్ పెంచే ఆనవాయితీ ఇంటర్మీడియట్ బోర్డు పాటిస్తుందని, పెరిగిన రవాణా చార్జీలు మరియు ఇతర ఖర్చుల వల్ల రమ్నరేషన్ పెంచాల్సిన అవసరం ఉన్నదని ,ఈ విషయంపై గత నెలలో గౌరవ ఇంటర్ విద్యా కార్యదర్శి ని తమ సంఘము నుంచి కలిసి వినతి పత్రం ఇవ్వటం జరిగిందని, వారు చాలా సానుకూలంగా స్పందించడం జరిగిందని తెలుపుతూ, ప్రస్తుతం నిర్వహించబోయే ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఎగ్జామ్స్ విధులు మరియు ఇంటర్ మూల్యాంకన విధులు నిర్వహించే వారికి రెమినేషన్ పెంచే విధంగా చూడవలసిందిగా వినతి పత్రంలో పేర్కొనడం జరిగింది. అదేవిధంగా రెమినరేషన్ కూడా ఆలస్యం జరగకుండా, ఎటువంటి కోతలు విధించకుండా వెంటనే అందించాలని, త్వరలో నిర్వహించే ఇంటర్ మూల్యాంకన కేంద్రాల్లో, ఎండ తీవ్రత దృష్ట్యా ఎయిర్ కూలర్లు ఏర్పాటు చేయాలని, మూల్యాంకన కేంద్రాలలో విధులు నిర్వహించే సిబ్బందికి కూల్ వాటర్ క్యాన్లు ఏర్పాటు చేయాలని కోరారు. గత నెలలో ఈ విషయంపై గౌరవ కార్యదర్శి కి వినత పత్రం ఇవ్వగా వారు సానుకూలంగా స్పందించి ,వీటి ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ వినతి పత్రాన్ని తెలంగాణ ఇంటర్ బోర్డు గౌరవ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ కూడా పంపించినట్లు తెలిపారు. రెమ్యూనరేషన్ పెంచే విషయంలో సానుకూలంగా ఉంటారని ఆశిస్తున్నట్టు తెలిపారు.

## వ్యాపారం ఎలా సాగుతోందమ్మా..?

### కొత్తగూడెం కలెక్టరేట్ లోని మహిళా శక్తి క్యాంటీన్ సందర్శనలో డిప్యూటీ సీఎం భట్టి, ఎంపీ రఘురాం రెడ్డి





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 17 (అక్షరంన్యూస్)**

కొత్తగూడెం:"ఎలా ఉన్నారమ్మా.. వ్యాపారం బాగా జరుగుతోందా..?" అంటూ.. కొత్తగూడెం కలెక్టరేట్ లోని ఇందిరా మహిళా శక్తి కాంటీన్ నిర్వాకులను ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ఆత్మీయంగా పలకరించి వివరాలు తెలుసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శనివారం పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు విచ్చేసిన సందర్భం గా.. కలెక్టరేట్ లోని హెలిప్యాడ్ కు చేరుకున్న డిప్యూటీ సీఎం, ఎంపీ రఘురాం రెడ్డి...కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ లతో కలిసి లిఫ్ట్ సమీపంలో గల కాంటీన్ ను సందర్శించి.. లాభసాటిగా నిర్వహి స్తు న్నారా..? అంటూ అడిగారు. "బాగుంది సార్.. క్యాంటీన్ బాగానే నడుస్తోంది.. "అంటూ నిర్వాకులైన మహిళలు బదులివ్వగా.. సంతోషం వ్యక్తం చేశారు. ఆ తర్వాత.. డిప్యూటీ సీఎం భట్టి, ఎంపీ రఘురాం రెడ్డి అక్కడ కాఫీ సేవించి.. అధికారులతో సమావేశానికి వెళ్లారు.

# పశువుల అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వండి ...

### ఏ సంస్థలు/ కార్యకర్తలు వాహనాలను స్వయంగా అడ్డుకోవద్దు..

### ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు... పోలీస్ కమిషనర్

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 17 (అక్షరంన్యూస్)**

పశువుల అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం వుంటే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఏ సంస్థలు/ కార్యకర్తలు/ఇతరులు ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి వాహనాలను స్వయంగా అడ్డుకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ఇప్పటికే ఏడు చెక్ పోస్టుల ద్వారా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరిగిందని, చట్టవిరుద్ధంగా ఆవులు, దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించామని తెలిపారు. పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు స్పష్టం చేశారు. అక్రమ రవాణానియంత్రించేందుకు నిఘా విభాగం అప్రమత్తంగా వుంటుందని, చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారివాహనాలు సీజ్ చేస్తారని పెర్కొన్నారు.బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకునేలా అవసరమైన చోట్ల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.




## కలకత్తాలో బీటెక్ చదువుతున్న నిరుపేద విద్యార్థిని చెరుకూరి నివేదిత కు రూ 35000 ఆర్థిక సాయం...

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 17 /వైరా ( అక్షరంన్యూస్)**




వైరా లయన్స్ క్లబ్ ఆఫ్ , వైరా మండల డాక్టర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఫీజుల నిమిత్తం ఆర్థిక సాయంఅందించారు. వైరా మండలం పుణ్యాపురం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని చెరుకూరి నివేదిత కలకత్తాలోని దుర్గాపురం ఎన్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతుంది నాలుగో సంవత్సరం కాలేజీ ఫీజులు నిమిత్తం వైరా మండల డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ దారెల్లి కోటయ్య చొరవతో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రూ 35వేలను
వైరా సాయిబాబా మందిరంలో నివేదిత తండ్రికి అందించారు. ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ మాట్లాడుతూ పై చదువుల నిమిత్తం ఆర్థిక స్తోమత లేని అనేక మంది విద్యార్థులని లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా చేయూతనందించిందని తెలిపారు నిరుపేద విద్యార్థులను ఆదుకోవడంలో క్లబ్బు ఎల్లవేళలా ముందుంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో జీఎస్టి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు డాక్టర్ పెండ్యాల భాస్కరరావు జిల్లా కమిటీ సభ్యులు వై బుచ్చి రామారావు సభ్యులు గద్దె నీరజ చెరుకూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన..

### లంబాడి హక్కుల పోరాట సమితి

### జిల్లా అధ్యక్షులు. ధర్మసోత్ దశరథ్ నాయక్.



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 17 /తల్లాడ (అక్షరంన్యూస్)**

కొణిజెర్ల మండల పరిధిలోని మేకల కుంట గ్రామానికి చెందిన ధరావత్ ధూప బులి లా కుమారుడు సంపత్ నాయక్. లావణ్య బాయి ల వివాహ మహోత్సవానికిహాజరై వధూవరులను లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు ధర్మసోత్ దశరథ్ ఆశీర్వదించారు. వరుడు.సంపత్ నాయక్ వధువులావణ్య బాయి ఇద్దరి జంట చూడముచ్చటగా ఉందని వాళ్ళిద్దరూ నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు.

## వైరా లో మెగా జాబ్ మేళా

# పోస్టర్లను ఆవిష్కరించిన...

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ,

### వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 17/ వైరా (అక్షరంన్యూస్)**

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హాయ్ నియోజకవర్గ యువత యువకులకు ఉద్యోగ కల్పన కోసం వైరా నియోజకవర్గ కేంద్రంలో మెగా జాబ్ మేళాను ఈ నెల 24-05-2025 న శనివారం నిర్వహించనున్నారు. ఈ యొక్క ఉద్యోగ కల్పన మెగా జాబ్ ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని దానికి సంబంధించిన పోస్టర్ను ఈ రోజు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వారి స్వగృహంలో ఏరా ఎమ్మెల్యే మాలో రామదాసు నాయక్ తో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , పిసిసి కార్యదర్శి నూతి సత్యనారాయణ, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, వైరా మండల పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొనిజర్ల మండల పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, కన్నెగంటి నగేష్, పణితి శ్రీను, నాయకులు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, నల్లపు దుర్గాప్రసాద్, డాక్టర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ ప్రధానం కార్యక్రమంలో పాల్గొన్న

## ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 17 (అక్షరంన్యూస్)**

వైరా మండలం అష్ట గుర్తి గ్రామానికి చెందిన చిత్తారు నాగేశ్వరరావు - రమాదేవి ల కూతురు అఖిల - పుల్లారావు ( నెమలి గ్రామానికి చెందిన తెల్లబోయిన రామకృష్ణ కృష్ణ కుమారిల కుమారుడు )ల కు జరుగు వివాహ ప్రధానం కార్యక్రమానికి ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి నిండు నూరేళ్ల పాటు చక్కని దాంపత్యంతో జీవించాలని ఆశీర్వదించారు. అక్కడకు చేరిన కొంతమంది యాదవులు చేసిన చర్చలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జనాభాలో దాదాపు 20 శాతం ఉన్న మన యాదవులకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నాయని, కురుమ యాదవులు ప్రమాదవశాత్తు మరణిస్తే, తోటి సోదర గీత కార్మికులు చేనేత కార్మికులు, మత్స్యశాఖ కార్మికులు కు ఇచ్చినట్లుగా మన యాదవులకు కూడా ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, ఇవన్నీ కూడా మనమంతా ఐక్యంగా ఉంటేనే సాధించుకుంటామని, తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తారు కృష్ణ, చిత్తారు వీరభద్రం, చిత్తారు విశ్వనాథం, చిత్తారు చిన్న వెంకటేశం గంగదేవుల నరేష్, చిత్తారు నవీన్, శీలం పుల్లయ్య, తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు.

# మే నెల వచ్చిందంటే శుభ ముహూర్తాలే..!




**శ్రావణ మాసం నుంచి కార్తీక మాసం వరకు పండుగల లిస్ట్ ఇదే..! %ఖీవర్‌అఋశ్రీం ఋశ్రీవఅఋతీ% ఎ ఈ క్యాలెండర్ ఇయర్‌లో ప్రస్తుతం మే నెల కొనసాగుతున్నది. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఈ నెలకు ప్రత్యేకత ఉంది. ఎందుకంటే ఈ సారి మే నెలలో సూర్యుడు, గురువు, రాహువు, కేతువు వంటి కీలక గ్రహాలు రాశిచక్రాలు మారబోతున్నాయి. గురువు వృషభం నుంచి మిథునరాశిలోకి ప్రవేశించబోతున్నాడు.**

మే నెల వచ్చిందంటే శుభ ముహూర్తాలే..! శ్రావణ మాసం నుంచి కార్తీక మాసం వరకు పండుగల లిస్ట్ ఇదే..! %ఖీవర్‌అఋశ్రీం ఋశ్రీవఅఋతీ% ఎ ఈ క్యాలెండర్ ఇయర్‌లో ప్రస్తుతం మే నెల కొనసాగుతున్నది. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఈ నెలకు ప్రత్యేకత ఉంది. ఎందుకంటే ఈ సారి మే నెలలో సూర్యుడు, గురువు, రాహువు, కేతువు వంటి కీలక గ్రహాలు రాశిచక్రాలు మారబోతున్నాయి. గురువు వృషభం నుంచి మిథునరాశిలోకి ప్రవేశించబోతున్నాడు. అలాగే, రాహువు ప్రస్తుతం మీనరాశిలో ఉండగా.. తిరోగమణం చెంది కుంభరాశిలోకి వెళ్లనున్నాడు. కేతువు కన్య రాశి నుంచి సింహరాశిలోకి వెళ్తాడు. ఈ గ్రహాల రాశిచక్రం మార్పుతో జీవితంలో మార్పులు జరుగనున్నాయి. మరో వైపు ఈ నెల శుభప్రదంగా పరిగణిస్తుంటారు. ఎందుకంటే శుభ ముహూర్తాలు మొదలవనున్నాయి. వివాహాలు, కేశఖండనం, గృహప్రవేశాలు వంటి కార్యక్రమాలు జరుగుతాయి. ఆ తర్వాత శ్రావణ మాసం, తీజ్, రాఖీపౌర్ణమి, జన్మాష్టమి వంటి పండుగల సీజన్ మొదలవుతుంది. ఈ సుముహూర్తాల కోసం చాలామంది ఎదురుచూస్తుంటారు. కేవలం పండులు మాత్రమే కాకుండా కుటుంబంలో ఉత్సాహం, భక్తిభావం వెల్లివిరుస్తుంది. శ్రావణ మాసంలోని సోమవారాల్లో శివుడిని కొలుస్తుంటారు. అలాగే, మహిళలు హరియాలి తీజ్‌ని జరుపుకుంటారు. అన్నాచెల్లెల బంధానికి ప్రతీకగా నిలిచే పండుగ రక్షాబంధన్. జన్మాష్టమి రోజున పెద్ద సంఖ్యలో జనం శ్రీకృష్ణుడిని కొలుస్తుంటారు. ఈ ఏడాది ఏ రోజున ఏ ఉత్సవాలు జరుగనున్నాయి.. ఏ రోజుల్లో ఏం ప్రత్యేకత ఉన్నదో తెలుసుకుందాం పదండి..!

## శ్రావణమాసం..

హిందూ క్యాలెండర్ శ్రావణ మాసానికి ప్రత్యేకత ఉన్నది. శ్రావణ మాసంలో పరమేశ్వరుడిని భక్తితో కొలుస్తుంటారు.




ప్రతి శ్రావణ సోమవారాల్లో ఉపవాసం ఉంటూ మహాదేవుడిని భక్తితో కొలుస్తారు. పరమేశ్వరుడికి అభిషేకాలు, అర్చనలు చేస్తారు. తద్వారా వైవాహిక జీవితం సంతోషంగా ఉంటుందని భావిస్తారు. ఈ మాసంలో వర్షరుతువుతో పరిసరాలు పచ్చగా కళకళలాడుతుంటాయి. ఇండ్లన్నీ పూజలతో సందడిగా మారుతాయి. శ్రావణ మాసంలో నోములు, వ్రతాలతో ఇండ్లన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటాయి. శ్రావణ మాసమంటే ఒక పూజలే కాదు ఆనందాల కాలంగా పేర్కొంటారు. శ్రావణం లక్ష్మీదేవి కొలువుండే మాసం. అమ్మవారికి ప్రీతికరమైన మాసం శ్రావణమాసం. అందుకే వ్రతాలు, నోములు నోచుకునే మహిళలు శ్రావణమాసంలో నోచుకుంటారు. ఈ ఏడాది శ్రావణ మాసం జులై 11 నుంచి ప్రారంభమవుతుంది.

## హరియాలి తీజ్..



పంచాంగం ప్రకారం.. హరియాలి తీజ్ శ్రావణ మాసంలోని శుక్ల పక్ష తృతీయ రోజున జరుపుకుంటారు. ఈ సంవత్సరం శ్రావణ మాసం శుక్ల పక్ష తృతీయ తిథి జులై 26న రాత్రి 10.41 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ రోజున శివశక్తులను పూజించడం వల్ల భర్త దీర్ఘాయుష్షు పెరుగుతుందని, వైవాహిక జీవితంలో ఆనందం లభిస్తుంది. హరియాలి తీజ్‌ని కొన్ని ప్రాంతాల్లో హర్తాలిక తీజ్ పేరుతో పిలుస్తారు. ఈ రోజున వివాహితులు భర్త దీర్ఘాయువు కోసం ఉపవాసం ఉంటారు. సింజార (సింధర) కూడా మహిళల కోసం హరియాలీ తీజ్‌లో తల్లి ఇంటి నుంచి వస్తుంది. వివాహమైన ప్రతి మహిళ హరియాలీ తీజ్‌లో పుట్టింటి నుంచి సింజారా రాక కోసం ఎదురు చూస్తూ ఉంటుంది. పుట్టింటి నుంచి బట్టలు, నగలు, అలంకరణ వస్తువులు, పిండి వంటలను పంపుతారు. ఇదే సింజారా అంటారు. తెలుగు రాష్ట్రాల్లో సారె అని పిలుస్తారు.

## రక్షాబంధన్



ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలోని పౌర్ణమి రోజున రక్షాబంధన్ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ పండుగ అన్నాచెల్లెల్ల బంధానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ రోజున సోదరీమణులు తమ సోదరులకు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షును కోరుకుంటూ చేతికి రాఖీకడుతారు. ప్రతికూలత, దురదృష్టం నుంచి రక్షించేందుకు రక్షాబంధన్‌తో ముడిపడి ఉంటుంది. రక్షాబంధన్ ధరించిన వారి ఆలోచనలు సానుకూలంగా, మనసు ప్రశాంతంగా ఉంటుంది. రక్షాబంధన్ ప్రస్తుతం రాఖీ రూపంలోకి వచ్చినప్పటికీ దాని ఉద్దేశ్యం అన్నాచెల్లెళ్ల బంధాన్ని బలంగా ఉంచుతుందని భావిస్తుంటారు. ప్రతి సంవత్సరం రక్షా బంధన్‌ను ఉత్సాహంతో జరుపుకుంటారు. ఈ సంవత్సరం రక్షా బంధన్ పండుగ ఆగస్టు 9 రానున్నది.

## శ్రీకృష్ణ జన్మాష్టమి..



ప్రతి ఏటా శ్రీకృష్ణ జన్మాష్టమి బాధ్రపద మాసంలోని కృష్ణ పక్ష అష్టమి తిథి నాడు జరుపుకుంటారు. ఈ సంవత్సరం శ్రీ కృష్ణ జన్మాష్టమి పండుగ ఆగస్టు 16న జరుపుకుంటాం. ఈ రోజును శ్రీ కృష్ణుడి జన్మదినంగా జరుపుకుంటారు. ఈ తేదీన శ్రీ కృష్ణుడిని పూజించడం ద్వారా భక్తుడి కోరికలన్నీ నెరవేరుతాయని నమ్ముతారు. మురళీ మనోహరుడు జన్మించిన రోజును జన్మాష్టమి, గోకులాష్టమి, శ్రీకృష్ణ జయంతి పేరుతో వేడుకలను ఉత్సాహంగా జరుపుతారు. ఈ రోజున చిన్నారులను శ్రీకృష్ణుడి రూపంలో అలంకరిస్తారు. జన్మాష్టమి రోజున వ్రతాన్ని ఆచరించిన వారికి కోరిన కోరికలన్నీ నెరవేరుతాయని భక్తుల నమ్మకం.

## గణేశ్ చతుర్థి..



ప్రతి సంవత్సరం భద్రపద మాసంలోని శుక్ల పక్ష చతుర్థి తిథి నాడు గణేశ్ చతుర్థి పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. భాద్రపద మాసంలోని శుక్ల పక్ష చతుర్థి తిథి నాడు వినాయకుడు అవతరించాడని భక్తుల విశ్వాసం. ఈ రోజున విఘ్నాదిపతిని పూజించడం ద్వారా భక్తుడి కోరికలన్నీ నెరవేరుతాయి. వినాయకుడి ఆశీస్సులు లభించి ఏవైనా కార్యాల్లో అడ్డంకులుంటే తొలగిపోతాయని నమ్మకం. ఈ సంవత్సరం వినాయక చతుర్థి పండుగ ఆగస్టు 27న జరుపుకోనున్నారు. వినాయక చవితి రోజున వినాయకుడిని మండపాల్లో ప్రతిష్టించిన నవరాత్రుల పాటు పూజిస్తారు. వేడుకల్లో చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు ఉత్సాహంగా పాల్గొంటారు.

## నవరాత్రి వేడుకలు..

భారతదేశంలో శారదీయ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతాయి. అధర్మంపై ధర్మం, అసత్యంపై సత్యం



సాధించిన విజయానికి ప్రతీకగా పండుగను జరుపుకుంటారు. ఈ కాలంలో నవరూపాల్లో దుర్గాదేవిని కొలువడం ఆనవాయితీగా వస్తున్నది. దేశవ్యాప్తంగా నలుమూల్లో దుర్గామాతను భక్తులు కొలుస్తారు. ఈ సారి దేవీ నవరాత్రులు సెప్టెబర్ 22 నుంచి ప్రారంభమై.. అక్టోబర్ 2న ముగియనున్నాయి. నవరాత్రుల సందర్భంగా ఘటాలను స్థాపిస్తారు. ఘటనస్థాపనకు ముహూర్ ఉదయం 6.09 గంటల నుంచి ఉదయం 8.06 గంటల వరకు ఉంది. అలాగే, అభిజీత్ ముహూర్తం ఉదయం 11.49 గంటల నుంచి మధ్యాహ్నం 12.38 గంటలు. తెలంగాణలో నవరాత్రి వేడుకలకు ముందు రోజు నుంచి బతుకమ్మ సంబరాలు మొదలవుతాయి. సద్దుల బతుకమ్మతో సంబురాలు ముగుస్తాయి. ఈ పండుగ కోసం మహిళలు ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ఉయ్యాల పాటలు పాడుతూ ఉత్సాహంగా పండుగలో పాల్గొంటారు.

## దసరా

అశ్విని మాసంలో శుక్ల పక్ష దశమి రోజున దసరా పండుగ జరుపుకోవడం సంప్రదాయంగా వస్తున్నది. హిందు పండుగల్లో దసరాకు ఎంతో ప్రాముఖ్యత ఉందని



పురాణాలు చెబుతున్నాయి. ఈ సంవత్సరం దసరా అక్టోబర్ 2న జరుగుతుంది. చెడు మీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగను విజయదశమి అని పిలుస్తారు. ముందు నవరాత్రులు దుర్గపూజ ఉంటుంది. పురాణాల ప్రకారం ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం దశమి రోజున రాముడు రావణునిపై విజయం సాధించాడని పండితులు చెబుతున్నారు. పాండవులు వనవాసం వెళ్తూ శమీ వృక్షంపై పెట్టిన తమ ఆయుధాలను తిరిగి తీసుకున్నది ఇదేరోజేనని చెబుతున్నారు. దసరా పండుగ రోజుల్లో రావణ వధ, జమ్మిచెట్టుకు పూజా చేయటం ఆనవాయితీగా వస్తుంది. జగన్మాత దుర్గా దేవి, మహిషాసురుడనే రాక్షసుడితో 9 రాత్రులు యుద్ధం చేసి అతన్ని వధించి విజయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషముతో పండగ జరుపుకుంటారు.

## కర్వా చౌత్

కర్వా చౌత్ వివాహిత మహిళలు తమ భర్తల దీర్ఘాయువు కోసం ఉపవాసం ఉండి, వారి శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు చేస్తుంటారు. ఉత్తర భారతదేశంలో ముఖ్యంగా



ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్, పంజాబ్, జమ్మూ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో చాలా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. తెలుగు రాష్ట్రాల్లో అట్లతద్ది పేరుతో జరుపుకుంటారు. ఈ పండుగను కార్తీక మాసం కృష్ణ చతుర్థి తిథి రోజున జరుపుకుంటారు. ఈ సంవత్సరం కర్వా చౌత్ అక్టోబర్ 10న జరుపుకోనున్నారు.

## దీపావళి పండుగ..

దీపావళి పండుగ ఐదురోజుల పాటు సాగుతుంది. సంబురాల్లో మూడు రోజున జరుపుకునే పర్వదినమే దీపావళి. వేదవ్యాసుడు రచించిన వరాహ పురాణం



ప్రకారం.. శ్రీకృష్ణుడు సత్యభామతో కలిసి నరకాసురుడి సంహరిస్తాడు. ఆ మరుసటి రోజునే దీపావళి పండుగ జరుపుకుంటారు. లోకానికి నరకుని పీడ విరగడైనందుకు అందరూ సంతోషంగా జరుపుకునే పండుగే దీపావళి. వాల్మీకి రామాయణం ప్రకారం.. అరణ్యవాసం తర్వాత.. లంకలో రావణుని సంహరించి, రాముడు సీతాసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చిన సమయంలో ప్రజలు ఆనందంతో ఈ పండుగ జరుపుకున్నారు. ఐదురోజుల పండుగలో అక్టోబర్ 18న ధంతేరాస్. అక్టోబర్ 20న నరక ఛతుర్దశి, అక్టోబర్ 21న దీపావళి, అక్టోబర్ 22న గోవర్ధన పూజ, అక్టోబర్ 23న భాయ్‌దూజ్ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది.

## కార్తీక మాసం



హిందూ క్యాలెండర్‌లో కార్తీక మాసానికి సైతం ప్రత్యేక ఉంటుంది. ఈ మాసం శివకేశవులకు ప్రత్యేక పూజలు చేస్తుంటారు. ప్రతి ఏటా దీపావళి వెళ్ళిన మరుసటి రోజు నుంచి అతి పవిత్రమైన కార్తీక మాసం మొదలవుతుంది. ఈ మాసంలో భక్తులంతా నిత్యం పరమేశ్వరుడి నామాన్ని స్మరిస్తూ ఉంటారు. పురాణ కాలంనుంచీ ఈ మాసం ఓ ప్రత్యేకత ఉన్నది. హరిహరాదులకు ప్రీతిపాత్రమైన ఈ మాసంలో భక్తకోటి యావత్తూ కఠిన నిష్ఠతో చేపట్టే నోములకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈ మాసంలో పాఢ్యమి, చవితి, పౌర్ణమి, చతుర్దశి, ఏకాదశి, ద్వాదశి తిథుల్లో శివపార్వతుల అనుగ్రహం కోసం మహిళలు పూజలు చేస్తుంటారు. మన భారతీయ సంస్కృతిలో కార్తీకమాసం వచ్చింది అంటే అన్నీ పండుగ రోజులే. అందులోను కార్తీకమాసం ఈశ్వరారాధనకు చాలా ముఖ్యమైనది. దేశం నలుమూలలా ఉన్న వివిధ ఆలయాలలో రుద్రాభిషేకాలు, రుద్రపూజ, లక్ష బిల్వదళాలతో పూజలు, అమ్మవారికి లక్షకుంకుమార్చనలు, విశేషంగా నిర్వహిస్తారు. ఈ ఏడాది కార్తీక మాసం అక్టోబర్ 8న మొదలై.. నవంబర్ 5తో ముగుస్తుంది.

## ఛట్‌పూజ..



ఛట్ పూజ దేశంలో బీహార్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలవారు జరుపుకునే పండుగ. ఛట్ పూజను ప్రధానంగా నాలుగు రోజులు జరుపుకుంటారు. మొదటి రోజును నహాయ్ ఖాయ్, రెండోరోజును ఖర్నా, మూడవ రోజును పెహలా ఆర్ఘ్య, నాల్గో రోజును పార్నాగా పేర్కొంటారు. ఛట్ పూజ చేసేవారు అత్యంత నిష్ఠగా నహాయ్‌ఖాయ్ ఆచరిస్తారు. ఎక్కువగా మహిళలే ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. తెలుగు రాష్ట్రాల్లో జరుపుకునే సంక్రాంతికి ఛట్ పూజ దగ్గరగా ఉంటుంది. సకల సృష్టికి ఆధారమైన సూర్యభగవానున్ని ఈ పండుగ సందర్భంగా కొలుస్తారు. మోకాలి లోతు వరకు నీటిలో నిలబడి సూర్యదేవునికి అర్ఘ్యప్రసాదాలను సమర్పించడం ఈ పూజ ప్రత్యేకత. వెదురు గంప లేదా చాటలో పళ్లను ఉంచి అస్తమించే సూర్యునికి, ఉదయించే సూర్యునికి ప్రసాదంగా సమర్పిస్తారు. అక్టోబర్ 25న నహాయ్ ఖాయ్, 26న ఖర్నా, 27న మెహలా ఆర్ఘ్య, 28న పార్నాతో వేడుకలు ముగుస్తాయి.

# మైగ్రేన్‌కు ఏడు రోజుల్లోనే శాశ్వత పరిష్కారం..

మీరు ఎప్పుడైనా మైగ్రేన్‌ను అనుభవించి ఉంటే అది కేవలం తలనొప్పి మాత్రమే కాదని, శరీరం మొత్తాన్ని హూనం చేస్తుందని మీకు తెలుసు. మైగ్రేన్‌తో తలలో తీవ్రమైన పోటు ఉంటుంది. వెలుతురును చూస్తే పోటు ఎక్కువ అనిపిస్తుంది. వికారంతో తలలో తిప్పుతుంది. మెదడు మబ్బుగా అనిపిస్తుంది. తలపోటును తగ్గించే ట్యాబ్లెట్స్‌తో తాత్కాలిక ఉపశమనం మాత్రమే లభిస్తుంది. ఆ తర్వాత నొప్పి శరా మూమూలే ఉంటుంది. అయితే ఎలాంటి టాబ్లెట్స్ వాడకుండానే మైగ్రేన్ నొప్పిని తగ్గించే మార్గాలున్నాయని మీకు తెలుసా..?

కేవలం ఏడు రోజుల్లో మైగ్రేన్ నొప్పి నుంచి శాశ్వత ఉపశమనం లభిస్తుంది. దీనికి పరిష్కారం ఆయుర్వేదం. ఆయుర్వేదంలో మైగ్రేన్‌లను 'అర్ధవభేదక' అంటారు. అర్ధవభేదక అంటే సగం తలనొప్పి అని అర్థం. మైగ్రేన్‌లు తరచుగా శరీరంలోని మూడు ప్రధాన శక్తులైన వాత, పిత్త, కఫాలలో అసమతుల్యతవల్ల సంభవిస్తాయి. మానసిక ఒత్తిడి, సరైన ఆహారం లేకపోవడం, నిద్ర సరిగా లేకపోవడం లాంటివి వాత, పిత్త, కఫాల్లో అసమతుల్యతకు కారణమవుతాయి.

మన శరీంలో ఏ దోషం కారణంగా మనకు సమస్య వచ్చిందనేది తెలుసుకుంటే దానికి పరిష్కారాన్ని కనుగొనడం సులభం అవుతుంది. మన రోజువారీ అలవాట్లు, ఆహార నియమాల్లో కొన్ని మార్పులు చేసుకోవడం, ఆయుర్వేద మూలికలను వినియోగించడం ద్వారా సమస్యకు చెక్ పెట్టవచ్చు. ధనియాల టీతో కేవలం ఏడు రోజుల్లోనే సమస్యకు చక్కని పరిష్కారం లభిస్తుంది.

కొత్తిమీర టీ.. న్యూరోవాస్కులార్ ఇన్‌ఫ్లమేషన్, హార్మోన్ల అసమతుల్యత, పేలవమైన పేగు ఆరోగ్యం మేగ్రేన్‌కు కారణాలని, ఆధునిక సైన్స్ చెబుతున్నాయి. కొత్తిమీర గింజలు మైగ్రేన్ తీవ్రతను, ఫ్రీక్వెన్సీని తగ్గించగల యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి.'ది మెడికల్ జర్నల్ ఆఫ్ ది ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్' లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం.. ధనియాలు మైగ్రేన్ సమస్యను తగ్గించడంలో, మైగ్రేన్ వేధించే సమయాన్ని తగ్గించడంలో, మైగ్రేన్ తిరగబట్టే ఫ్రీక్వెన్సీని తగ్గించడంలో స్వల్పకాల ప్రభావం చూపుతుంది. మైగ్రేన్ సమస్యకు ధనియాలు సరైన, సమర్థవంతమైన పరిష్కారము. దీనివల్ల సాధారణ కెమికల్ డ్రగ్స్‌వల్ల కలిగే దుష్ప్రభావాల లాంటివి దరిచేరవు.

టీ తయారీ ఇలా..ఒక గ్లాసు నీటిలో ఒక టీ స్పూన్ ధనియా గింజలను మరిగిస్తే దనియాల టీ రెడీ. ఈ ధనియాల టీని క్రమం తప్పకుండా ఏడు రోజులపాటు ప్రతిరోజూ తీసుకోవాలి. దాంతో మైగ్రేన్ నుంచి శాశ్వత ఉపశమనం లభిస్తుంది. ఆయుర్వేదం సమగ్ర జీవనశైలి మార్పును ప్రోత్సహిస్తుంది. త్వరిత పరిష్కారాలను చూపే ఔషధాల కంటే మెరుగైన ఫలితాలను ఇస్తుంది.

బోనస్ చిట్కా.. మైగ్రేన్ నొప్పి నుంచి తక్షణ ఉపశమనానికి ఒక బోనస్ చిట్కాను కూడా శ్వేతా షా సూచించారు. న్యూరో ప్రొటెక్టివ్ లక్షణాలు కలిగిన దాల్చిన చెక్కను, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు కలిగిన తేనెను కలిపి మృదువైన పేస్ట్‌ను తయారు చేసుకోలి. ఆ పేస్టును నుదిటిపై రాసుకుని 15-20 నిమిషాలు ఉండనివ్వాలి. ఆ తర్వాత కడిగేసుకోవాలి. ఈ చిట్కాతో తక్షణమే నొప్పి నుంచి ఉపశమనం కలుగుతుంది.



## ఆర్డీవో విచారణ

**తహసీల్దార్ పై ఆరోపణలు నిరాధారం: ఆర్డీవో మహేశ్వర్**



కరీంనగర్/ చిగురుమామిడి/ మే 17 (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన రైతులు బోయిని గణేష్, దేవేంద్ర, కొమురయ్య తమ భూమికి పట్టాదార్ పాసుబుక్కులు ఇవ్వడం లేదని ప్రజావాణిలో కలెక్టర్ ఫిర్యాదు చేయగా, కలెక్టర్ ఆదేశాల మేరకు కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్ శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదుదారుల సమక్షంలో రికార్డులు పరిశీలించారు. ఇందులో బోయిని కొమురయ్య కుటుంబానికి 2012 నాటికే 5.07 ఎకరాల పట్టా భూమి ఉందని గుర్తించారు. సర్వేనంబర్ 215లోగల ప్రభుత్వ భూమిలోని 28 గుంటలకు 2013లో పట్టా జారీ అయ్యిందని, సదరు సర్టిఫికెట్‌కు సంబంధించి కార్యాలయంలో ఎలాంటి రికార్డు నమోదు కాలేదని నిర్ధారణకు వచ్చారు. డిస్ట్రిబ్యూషన్ రికార్డ్ (డీఆర్)లో కూడా లేదని, అసైన్మెంట్ రిజిస్టర్ కూడా ఎలాంటి ఆధారాలూ లభించలేదన్నారు. పట్టా సర్టిఫికెట్‌లో 2966 ఫైల్ నంబర్ మాత్రమే వేశారని, డిస్ట్రిబ్యూషన్ రిజిస్టర్‌లో అప్పటివరకు కనీసం పట్టా సర్టిఫికెట్లు నంబర్ కాలేదని వివరించారు. అసైన్మెంట్ పట్టా సర్టిఫికెట్‌లో వాస్తవం లేదన్నారు. ఇందులో తహసీల్దార్ రమేశ్‌కు సంబంధమే లేదని, వారి ఆరోపణలు నిరాధారమని పేర్కొన్నారు. పూర్తి నివేదికను కలెక్టర్‌కు అందిస్తానని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ ముద్దసాని రమేశ్, ఆర్ఐ తార, ఫిర్యాదు చేసిన రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

## శనాగొండలో ఉచిత కంటి వైద్య శిబిరం



ఓదెల/ పెద్దపల్లి మే 17(అక్షరం న్యూస్)

ఓదెల:శనాగొండ గ్రామపంచాయతీ ఆవరణలో లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు,నేత్రవైద్య నిపుణులు లయన్ పూదరి దత్తాగౌడ్ సహకారంతో చల్మెడ ఆనందరావు ఆసుపత్రి కరీంనగర్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలకు భారీ స్పందన లభించిందని నేత్రవైద్య సహాయకులు లగిశెట్టి వంశీ తెలిపారు.50 సంవత్సరాలు పైబడి కంటి మసక తో బాధపడుతున్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు.కంటిలో పొరలు 30 మందికి ఉన్నాయని నిర్ధారించారు. వారికి ఉచిత రవాణా భోజన వసతులతో కంటి ఆపరేషన్లు చెపిస్తామన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన పంచాయతీ సెక్రెటరీ రాము,ఏఎన్ఎం పర్వీన్, రాజేశ్వరి, అశ్విత కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ శిబిరానికి రాని వారు వివరాలను నేరుగా నేత్రవైద్య సహాయకులు లగిశెట్టి వంశీ ,లక్ష్మీ విజన్ కేర్,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ దగ్గర,ఓదెలలో సంప్రదించాలన్నారు.సెల్:70329 75096 కాల్ చేసి సంప్రదించాలని తెలిపారు


## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ జెడ్పీటిసి గంట రాములు



ఓదెల/ పెద్దపల్లి మే 17 (అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో దాదాపు 41 వేల సీఎంఆర్ చెక్కులను లబ్ధి దారులకు చెక్కులను అందించిన ఓదెల మాజీ జెడ్పీటిసి గంట రాములు యాదవ్ చెక్ వివరాలు

ధ్యాగేటి హేమలత 17000/-గ్యారవేని రమ్య12000/- వేల్పుల సరోజన 12000/ఎలా కు చెక్కులను ఎమ్మెల్సీ ఎల్ రమణ సహకారంతో చెక్కులు అందించడం జరిగిందని రాములు యాదవ్ తెలిపారు ఈ కార్యక్రమంలో హరిపురం మాజీ ఉపసర్పంచ్ గ్యారవేని నాగరాజు యాదవ్ వెల్పుల ఐలయ్య,కాసా మహేష్, కంది అనిల్, మద్దెవేని రవి తదిరులు పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజంలో అసమానతలను తగ్గించే అవకాశం













- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **ఉన్న వనరులను ఉపయోగించుకొని విద్యార్థులు గొప్ప స్థాయికి ఎదిగి ఇతరులకు తోడ్పాటు అందించాలి..**
- **పోటీ వ్యవస్థకు అనుగుణంగా విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పని చేయాలి..**
- **శ్రీ మిత్ర, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి ఫలితాలలో ప్రతిభ కనబర్చిన...**
- **ప్రభుత్వ విద్యార్థులకు ప్రోత్సాహక నగదు, ల్యాప్‌టాప్ లు, దివ్యాంగులకు వీల్ చైర్స్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్.**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 17 (అక్షరంన్యూస్)

చదువు కోసం చేసే సేవ శాశ్వతంగా నిలిచి పోతుందని, విద్యార్థులు బాగా చదివి సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి, మరో నలుగురి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారం ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ కార్యాలయంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 9 మంది విద్యార్థులకు శ్రీ మిత్ర ఫౌండేషన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు లక్షల విలువైన ప్రోత్సాహక నగదు, ల్యాప్ టాప్ లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి విద్యార్థులు మన భవిష్యత్తు పౌరులు మాత్రమే కాక, దేశ అభివృద్ధికి పాలకులు కావాలని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్ని అవకాశాల్లో ముందంజలో ఉండాలని, ఇలాంటి ప్రోత్సాహకాలు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు.మనం ఎక్కడ, ఏ ప్రాంతంలో పుట్టాం, ఎలాంటి పరిస్థితుల్లో పెరిగాం వంటి అంశాలు మన చేతిలో లేవని, మనం చేసే శ్రమతో మన పరిస్థితులను మార్చుకోవచ్చని అన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను తగ్గించేందుకు విద్య ఎంత గానో ఉపయోగపడుతుందని తెలిపారు.మనం నిర్దేశించుకున్న లక్ష్యం సాధించే వరకు శ్రమ కొనసాగించాలని, చివరి మెట్టు ఎక్కే వరకు దేవుని దర్శనం కాని విధంగా ఓపికగా శ్రమిస్తేనే మంచి సక్సెస్ దొరుకుతుందని అన్నారు. ఆశించిన ఫలితం రాని సమయంలో నిరుత్సాహ పడకుండా మరింత మెరుగ్గా కృషి చేయాలని తెలిపారు.

ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో అద్భుతమైన విజయాలు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ అభినందిస్తూ, పదవ తరగతి ఫలితాల్లో వచ్చిన ఫలితాలతో సంతృప్తి పడకుండా జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని, అప్పటి వరకు నిరంతరాయంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. దేశంలో సంస్కరణలు వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్య, వైద్య రంగాల పట్ల కొంత నిర్లక్ష్యం జరిగిందని అన్నారు. ప్రస్తుతం విద్యా, వైద్యం పట్ల ప్రభుత్వం అధిక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలు శ్రద్ధ వహించాలని, అవి ఉచిత పాఠశాలలు అనే ఆలోచన తీసివేయాలని, ప్రజలు చెల్లించిన పన్నులతోనే ప్రభుత్వ ఉపాధ్యాయులు జీతాలు తీసుకుంటున్నారని, ప్రైవేటు పాఠశాలల్లో ఎలాగైతే ప్రశ్నిస్తామో అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా తల్లిదండ్రులు ప్రశ్నించాలని కలెక్టర్ కోరారు.

మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ గొప్ప స్థాయికి చేరుకోవాలని అన్నారు. చిన్న వయస్సులోనే పెద్ద లక్ష్యాలను నిర్దేశించు కోవాలని, లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని, భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి నెల జరిగే పేరెంట్ టీచర్స్ సమావేశాలకు రెగ్యులర్ గా హాజరు కావాలని, పిల్లలు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో గమనించి, దానిని క్రమ పద్ధతిలో మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులతో కలిసి తల్లిదండ్రులు పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఇంటిలో కూడా పిల్లలు తప్పనిసరిగా కొంత సమయం చదివేలా చూడాలని అన్నారు. ప్రజల కోరికలోమార్పు వస్తే ఆటోమేటిక్ గా ప్రభుత్వ విద్య బలోపేతం అవుతుందని అన్నారు. మంచి పాఠశాలలు, మంచి ఆస్పత్రులు కావాలని, ఓటు హక్కు వినియోగ సమయంలో ఈ డిమాండ్లను ప్రజాప్రతినిధుల ముందు పెట్టాలని కలెక్టర్ తెలిపారు. గతంలో అమ్మాయిలకు చదువుకునే అవకాశం లభించలేదని, నేడు విద్యార్థులకు విద్య అవకాశాలు సులభంగా లభిస్తున్నాయని వీటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

మనం ఎదిగే క్రమంలో అనేక మంది నిరుత్సాహపరుస్తారని, దొరికిన దానితో సంతృప్తి చెందమని ఉచిత సలహాలు అందిస్తారని, మనం నిర్దేశించుకున్న లక్ష్యం దిశగా ప్రణాళిక ప్రకారం క్రమపద్ధతిలో పనిచేస్తూ వెళ్లాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని విద్యార్థులతో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట తీసుకున్నారు.

ప్రభుత్వ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దటానికి సేవా సహాయాలు చేస్తూ విద్యార్థులకు విమాన ప్రయాణంతో ఢిల్లీకి 3 రోజుల విద్యా యాత్ర పార్లమెంట్ భవన్, రాష్ట్రపతి భవన్, ఇతర జాతీయ ప్రాముఖ్యత కలిగిన స్థలాలను సందర్శించే విధంగా మరిచిపోలేని అనుభూతి కల్పిస్తున్న శ్రీ మిత్రా ఫౌండేషన్, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ప్రతినిధులను జిల్లా కలెక్టర్ అభినందించారు.అనంతరం ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వృద్ధులకు వీల్ చైర్స్, ట్రై సైకిల్ లు, సామినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్ధలకు ల్యాప్ టాఫ్ లు కలెక్టర్ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, శ్రీ మిత్రా గ్రూప్ చైర్మన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్, డైరెక్టర్లు రంగా శ్రీనివాస్, పాలవరపు శ్రీనివాస్, చారుగుండ్ల రవికుమార్, చెరుకూరి యుగేందర్, నాగసాయి గ్యాస్ నగేష్, ఎన్ఆర్ఐ బాధ్యులు బయ్యన్న బాబు, బోనాల రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, పసుమార్తి రంగారావు, వాసిరెడ్డి శ్రీనివాస్, విద్యార్థులు, తల్లిదండ్రులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో మాస్టర్స్ పట్టా పొందిన సాయి కశ్యప్ ...



**పలువురు బంధుమిత్రులు అభినందనలు..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 17/ తల్లాడ (అక్షరంన్యూస్)

అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో కల ద యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ స్టేట్ ఆఫ్ రియో గ్రాండ్ వాలి యూనివర్సిటీ నందు శనివారం అన్నారు గూడెం గ్రామానికి చెందిన ఆపతి వెంకట రామారావు వేణు కుమారిల కుమారుడు ఆపతి సాయి కశ్యప్ మాస్టర్స్ పట్టాను యూనివర్సిటీ ఆచార్యుల నుండి అందుకున్నారు. మాస్టర్స్ పట్టా పొందిన సాయి కశ్యప్ ను పలువురు బంధుమిత్రులు చరవాణి ద్వారా అభినందనలు తెలిపారు.



వారిలో తల్లాడ భాజపా నాయకులు పెరిక కిరణ్ గౌడ్ గాధె కృష్ణారావు తమ్మిశెట్టి కృష్ణ చల్ల నరేష్ వాడవల్లి నాగేశ్వరరావు సమ్మెట రాంబాబు ఎల్లంకి సుధాకర్ కొమ్మినేని రామారావు ఇంకా పలువురు తొండపు వెంకటేశ్వరరావు ఎల్లంకి వెంకటేశ్వర్లు దూదిపాల రాణా ప్రతాప్ ప్రమీల చిట్టెం నరసింహారావు తొండపు నాగేంద్రరావు కళ్యాణపు సీత కళ్యాణపు వెంకటేశ్వరరావు మువ్వ సుధాకర్ సుధా రామారావు సూధా వెంకటేశ్వర్లు బంధువులు మిత్రులు అభినందనలు తెలియజేశారు.



# ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలాగా వీధి వ్యాపారుల ప్రాంగణం తీర్చిదిద్దాలి...






- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- కొనుగోలుదారుల రద్దీ దృష్ట్యా మరిన్ని వసతులు ఏర్పాటు..
- నిర్ణీత గడువులోగా వీధి వ్యాపారుల ప్రాంగణం అభివృద్ధి పనులు పూర్తి చేయాలి...
- ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మార్కెట్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలి..
- పాతబస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 17 (అక్షరంన్యూస్)

మౌళిక వసతుల కల్పనలో రాజీపడకుండా ప్రజలకు ఆసౌకర్యం కలగకుండా వీధి వ్యాపారుల ప్రాంగణం అనువుగా ఉండే విధంగా అభివృద్ధి పనులు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కూరగాయలు అమ్మే షెడ్డ్ లు, స్టాల్స్, చూస్తూ ప్రాంగణం మొత్తం కలియతిరుగుతూ వ్యాపారులతో ముచ్చటించారు. మార్చి 12న కలెక్టర్, వీధి వ్యాపారాల ప్రాంగణం ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా కూరగాయల వ్యాపారులు తమకు సరిపడా షెడ్లు లేవని, కొంతమంది వ్యాపారులు పట్టాలు కట్టి వ్యాపారం చేసుకుంటున్నామని , లైటింగ్ విద్యుత్ స్విచ్ బోర్డు ఏర్పాటు చేయాలని, వర్షాలు పడితే ప్రాంగణం బురదతో నీళ్లు నిలిచిపోతాయని, వ్యాపారులకు రెండు టాయిలెట్ కావాలని సమస్యలను కలెక్టర్ దృష్టి తీసుకువచ్చారు. క్షుణ్ణంగా సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ తక్షణమే స్పందించి, సమస్యలకు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి యుద్ధప్రతిపాదన పనులు మొదలు పెట్టారు.

వీధి వ్యాపార ప్రాంగణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు మార్కెట్ మధ్య వరుసలో ఏర్పాటు చేస్తున్న రెండు షెడ్ లు, వర్షం నీరు పోయే విధానం, టాయిలెట్ నిర్మాణ పనులను మున్సిపల్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. నిర్ణీత గడువులోగా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని, అభివృద్ధి లో ఎక్కడ రాజీ పడకుండా ప్లాన్ ప్రకారం పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ప్రజలకు మెరుగైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. నిర్మాణ పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. మార్కెట్ వ్యాపారులు, కొనుగోలుదారులకు సౌకర్యవంతంగా ఉండేలా కావాలసిన అభివృద్ధి పనులు చేపట్టామని, వీటిని సైతం త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు తెలిపారు.



మనం ఆరోగ్యంగా ఉండాలంటే చెత్త, కూరగాయల వ్యర్థాలు ఉండకుండా జాగ్రత్తలు, నియమాలు తీసుకొని మార్కెట్ శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. వీధి వ్యాపారుల ప్రాగణంలో దుర్వాసన రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని, ప్రతి అంశాన్ని యంత్రాంగం మాత్రమే చేయాలని ఆశించకుండా ప్రజలు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని అన్నారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కల్గించకుండా వారికి నమ్మకం పెంచేలాగా మర్యాదతో వ్యాపారం చేయాలని వ్యాపారులకు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, సంబందిత అధికారులు తదితరులు ఉన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం..




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 17 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అద్యక్షులు వేజండ్ల సాయికుమార్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి మరియు బీహార్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ని బీహార్ పోలీసులు అడ్డుకుని మరియు అంబేద్కర్ హాస్టల్‌లో దళిత విద్యార్థులను కలవకుండా ఎలా ఆపారో మనమందరం చూశాము, మోడీ, నితీష్ కుమార్ లు రాహుల్ గాంధీ కి ప్రజలలో పెరుగుతున్న ఆదరణ చూసి ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ దేశం లో లేకుండా చేయాలనే దురుద్దేశంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ఒక మతతత్వ బీజేపీ పార్టీ కి త్వరలోనే దేశ ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం అని దానికి ఈ కేసులు, ఎఫ్ఎఆర్ లు స్పష్టమైన సంకేతం అని ఇప్పుడు, దర్భంగా పోలీసులు రాహుల్ గాంధీ పై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వచ్చిన నివేదికలు వారి పాలిత రాష్ట్రాలలో బిజెపి-ఎన్డీఏ రాజకీయ ప్రతీకారం కొనసాగుతోందని రుజువు చేస్తున్నాయి రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశానుసారం, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్‌లి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ మరియు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి పాత బస్టాండ్ సెంటర్ లో ఎన్ డి ఏ ప్రభుత్వంలో భాగస్వామ్యం అయినటువంటి జె డి యు బీహార్ రాష్ట్రప్రభుత్వ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ వారి దిష్టి బొమ్మ దహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఉపాధ్యక్షులు బాల గంగాధర్, ఆదర్శ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల మహేష్, క్రాంతి కుమార్, పాలేరు నియోజకవర్గ అద్యక్షులు కిరణ్, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సత్యం (నిప్పు), ఖమ్మం నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఖైజర్,ముదిగొండ మండల అద్యక్షులు నాగరాజు, ఖమ్మం పట్టణ యువజన నాయకులు ఆర్ కె నాయుడు, జితేందర్ నాయుడు, సాయి తదిత రులు పాల్గొన్నారు.




## చొప్పదండి పట్టణ పరిధిలోని హనుమాన్ దీక్ష పరుల ఆధ్వర్యంలో నగర సంకీర్తన



చొప్పదండి/ కరీంనగర్,మే 17 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణ పరిధిలోని హనుమాన్ దీక్ష పరుల ఆధ్వర్యంలో నగర సంకీర్తన నిర్వహించారు. పట్టణం లోని పుర వీదుల గుండా యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాల దారులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## మర్లవాడలో అట్టహాసంగా వీర గంధాలు



చొప్పదండి/కరీంనగర్, మే 17 ( అక్షరం న్యూస్)

చొప్పదండి పట్టణంలోని మర్లవాడలో శ్రీ మహంకాళి బీరప్ప కమరావతి కళ్యాణ మహోత్సవ పండుగలో భాగంగా శనివారం రోజున గంగ బోనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బీరన్న పూజారులు వీర గంధాలు పూయడం జరిగింది. వీర గంధాల వేషధారణతో కత్తి సాము ప్రదర్శనలతో ఈరన్న పూజారులు చూపరులను అబ్బురపరచారు. ఈ కార్యక్రమంలో పిల్లలు పెద్దలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లైసెన్సుడ్ సర్వేయర్లకు 50 రోజుల పాటు శిక్షణ నిర్వహణ ...

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 17 (అక్షరంన్యూస్)

లైసెన్సుడ్ సర్వేయర్లకు 50 రోజుల పాటు శిక్షణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ప్రకారం 5 వేల మంది లైసెన్సుడ్ సర్వేయర్లకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకొని, జిల్లా హెడ్ క్వార్టర్ లలో 50 రోజుల పాటు శిక్షణ అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఎంపికైన ప్రైవేట్ లైసెన్సుడ్ సర్వేయర్లకు మే 26 నుంచి జూలై 26 వరకు 50 రోజుల పాటు ఇల్లందు క్రాస్ రోడ్డు నందు గల ట్రైనింగ్ అండ్ టెక్నాలజీ డెవలప్మెంట్ సెంటర్ నందు శిక్షణ అందించడం జరుగుతుందని, దీనికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వివాహ రిసెప్షన్ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే కాంతారావు



మద్నూర్ /మే 17 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలం షేకపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యుత్ అధ్యక్షుడు సయ్యద్ ఆఫ్జాల్ పాషా తమ్ముడి వివాహ రిసెప్షన్ కార్యక్రమం లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు పాల్గొన్నారు. రిసెప్షన్ లో వధువు సయ్యద్ ఆహేమద్ కు శుభాకాంక్షలు ఎమ్మెల్యే కాంతారావు తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే కు యుత్ అధ్యక్షుడు సయ్యద్ ఆఫ్జాల్ శాలువా పుష్పగుచ్చం తో వారికి స్వాగతం పలికారు. ఆయా గ్రామాల నుండి వచ్చిన వారితో ఎమ్మెల్యే కాంతారావు కలువడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంతారావు తో పాటు మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ అజీమ్, బోధన్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాషా , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చౌలవార్ హన్మాండ్లు, మహేష్, తుకారం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తుడురుమ్‌లో అద్భుత నటన

**టాలెంట్ ప్రూవ్ చేసుకున్న శోభన**



ఇప్పటి జనరేషన్ కు అంతగా తెలియని ఓ అద్భుతమైన నటి శోభన. పేరుకు మలయాళమ్మాయి అయినప్పటికీ తెలుగులో ఆమెకు కల్ట్ ఫ్యాన్స్ ఉన్నారు. 80-90స్‌లో వెండి తెరను ఓ ఊపు ఊపేసిందీ ఈ భామ. క్లాసికల్ డ్యాన్సరైన శోభన కళ్లతోనే హావా భావాలు పలికించగలదు. 40 ప్లస్, 50 ప్లస్‌లో హీరోయిన్లుగా రాణించాలంటే మాటలు కాదు. శోభన మరోసారి సిల్వర్ స్క్రీన్ పై మెరుపులు మెరిపించడమే కాదు ఆమె నటిస్తే రికార్డులు క్రియేట్ అయ్యేలా ఇంపాక్ట్ క్రియేట్ చేస్తోంది. అప్పుడెప్పుడో 18 ఏళ్ల క్రితం తెలుగు తెరకు దూరమైన శోభన కల్కి 2898ఏడీ మరియంగా మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చి పవర్ ఫుల్ ఫెర్మామెన్స్ చూపించింది. 2024లో వచ్చిన కల్కి ఆ ఏడాది హయ్యెస్ట్ సెకండ్ గ్రాసర్ చిత్రంగా నిలిచింది. తెలుగులోనే కాదు మలయాళంలో కూడా సరికొత్త రికార్డులు సృష్టిస్తోన్న తుడరుమ్‌లో కూడా వన్ ఆఫ్ ది పార్ట్ అయ్యింది శోభన. సుమారు 15 ఏళ్ల తర్వాత మోహన్ లాల్‌తో జోడీ కట్టింది. ఏప్రిల్ 25న రిలీజైన ఈ సినిమా 20 రోజుల్లోనే రూ. 200 కోట్లను కొల్లగొట్టి మలయాళంలో అతిపెద్ద బ్లాక్ బస్టర్ చిత్రంగా నిలిచింది. లలితగా లాలట్టన్ భార్యగా చాలా సింప్లీ లుక్కులో కట్టిపడేసింది. ఇలా బ్యాక్ టు- బ్యాక్ హిట్ చిత్రాలను తన ఖాతాలో వేసుకుని 55 వయస్సులో ఏజ్ ఈజ్ జస్ట్ ఎ నంబర్ అని ప్రూవ్ చేస్తూ.. తన తరం నటీమణులకు ఇన్స్పిరేషన్ అవుతోంది. ఈ ఏడాదే ఆమెను పద్మ భూషణ్ అవార్డ్ వరించింది.

## ప్రతిభ ఉన్నవాళ్లకు ఎప్పుడూ ప్రోత్సాహం ఉంటుంది




2025 ఐపీఎల్ పునః ప్రారంభానికి అంతా సిద్ధమైంది. శనివారం చిన్నస్వామి వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. అయితే మిగిలిన టోర్నమెంట్? కోసం ఫారిన్ ప్లేయర్లు ఎవరెవరు అందుబాటులో ఉండనున్నారో అనే దానిపై ఇప్పుడిప్పుడే స్పష్టత వస్తోంది. ఇప్పటికే పలువురు భారత్?లో ల్యాండ్ అవ్వగా, మరికొందరు ట్రావెలింగ్?లో ఉన్నారు. ఇంకొందరు రావడం లేదని తేల్చి చెప్పేశారు. ఈ నేపథ్యంలో పంజాబ్ కింగ్స్ సోషల్ మీడియాలో షేర్ చేసిన పోస్ట్? వైరల్?గా మారింది. మిగిలిన టోర్నీకి ఫారిన్ ప్లేయర్లు లేకపోతే ఎలా? అంటూ కొందరు సోషల్ మీడియాలో పోస్ట్?లు పెడుతున్నారు. ఓవర్సీస్ ప్లేయర్లు ఉంటే మజా వస్తుందని కామెంట్ చేస్తున్నారు. అయితే అటువంటి పోస్ట్?లకు పంజాబ్ కింగ్స్ అదిరే రిప్లై ఇస్తూ ఓ వీడియో పోస్ట్ చేసింది. 'ప్రతిభ ఉన్నవాళ్లకు ఎప్పుడూ ప్రోత్సాహం ఉంటుంది' అని క్యాప్షన్ రాసుకొచ్చింది. ఇద్దరు యువకులు ఫారిన్ ప్లేయర్లు రిటర్న్ రావడం గురించి గాబరాగా మాట్లాడుకుంటారు. ఎవరెవరు వస్తున్నారు, ఎవరు రావడం లేదు అంటూ లెక్కలేస్తూ చర్చించుకుంటారు. ఈ క్రమంలోనే కొందరు క్రికెటర్ల పేర్లు తీసుకోని ఫలానా వాళ్లకు రిప్లేస్?మెంట్ ఎవరు? టోర్నీ ముగిసేదాక ఉండేదెవరు? అని అంటుండగా మధ్యలో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఎంట్రీ ఇస్తాడు. 'మీరు చెప్పిన ఫారిన్ ప్లేయర్లంతా టాలెంటెడ్ క్రికెటర్లే. కానీ, ఒక్కటి గుర్తుపెట్టుకోండి. ఇది ఇండియన్ ప్రీమియర్ లీగ్. అర్థమైందా?' అని వాళ్ల కన్?ఫ్యూజన్?కు ఫుల్? స్టాప్ పెడతాడు. అంటే ఫారిన్ ప్లేయర్లు వచ్చినా, రాకపోయినా ఐపీఎల్ టోర్నీ అనేది అస్సలు ఆగదు. వాళ్లపై ఆధారపడి టోర్నీ నిర్వహించడం లేదు అనే ఉద్దేశంలో అయ్యర్ అలా అన్నట్లు అర్థమవుతోంది. ఈ వీడియోను నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. ఓవర్సీస్ ఆటగాళ్లు రాకపోతే, మన కుర్రాళ్లకు అవకాశం దక్కుతుందని కామెంట్ చేస్తున్నారు. కాగా, భారత్- పాకిస్థాన్ మధ్య ఇటీవల తలెత్తిన ఉద్రిక్తతల కారణంగా బీసీసీఐ మే 09న ఐపీఎల్?ను వాయిదా వేసింది. ప్రస్తుతం వాతావరణం సద్దుమణిగినందున టోర్నీని మళ్లీ మొదలు పెట్టనుంది. ఈ టోర్నీలో ఇంకా 17 (లీగ్, ప్లేఆఫ్స్ కలిపి) మ్యాచ్‌లు నిర్వహించాల్సి ఉంది.

# నయనతారను ఒప్పించేశారు

**చిరు సరసన మరోమారు ఓకే**

ఒక్కోసారి అలా అలా జరిగిపోతుంది. అయితే దేనికైనా టైమ్ రావాలి... అంతే! అగ్ర కథానాయకుడు చిరంజీవి , దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఒక కొత్త సినిమా పట్టాలెక్కిన విషయం తెలిసిందే. ఈ సినిమా కథానాయికగా నయనతార నటించనున్నారంటూ గత కొన్ని రోజుల నుంచి వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఆ వార్తలను నిజం చేస్తూ.. నయనతార కథానాయికగా నటిస్తున్నారని టీమ్ అధికారి కంగా ప్రకటించింది. ఓ ఆసక్తికర వీడియోను ఈ సందర్భంగా పంచుకుంది. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తున్నారని చెప్పింది. ఒక ఆసక్తికర వీడియోను పంచుకుంది. వీడియో చివర్లో చిరంజీవి మేనరిజంలో 'హలో మాస్టారు..






కెమెరా కొద్దిగా రైట్ టర్నింగ్ ఇచ్చుకోమ్మా ' అంటూ ఆమె చెప్పిన సంభాషణలు ఆకట్టుకునేలా ఉన్నాయి. టీమ్‌లోకి ఆమెను స్వాగతిస్తూ చిరు సైతం పోస్టు పెట్టారు. హ్యాట్రిక్ మూవీకి స్వాగతం.

ఆమెతో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' తర్వాత చిరు - నయన్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రమిది. తనదైన మార్క్ కామెడీ, యాక్షన్‌తో అనిల్ ఈ చిత్రాన్ని రూపొంది స్తున్నారు. సాహు గారపాటి, చిరంజీవి తనయ సుస్మిత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు.. ఇందులో తన అసలు పేరు శంకర్ వరప్రసాద్ పాత్రలో నటించనున్నారు. ఇందులో ఇద్దరు కథానాయికలు కనిపించే అవకాశం ఉందని ఓ పాత్ర కోసం అదితిరావు హైదరిని సంప్రదించారని సమాచారం. భీమ్స్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాని వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేసేందుకు దర్శక, నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

# కన్నప్ప చరిత్ర తెలియని వారే తప్పు పడతారా ?







**మూవీ ప్రమోషన్‌లో మంచు విష్ణు ఆసక్తికర వ్యాఖ్యలు**

నటుడు మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఓ పాడ్ కాస్ట్‌లో పాల్గొన్న విష్ణు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. కన్నప్ప సినిమా ఎలా ఉంటుందో తెలియకుండానే కొంతమంది ఇందులోని సన్నివేశాలను తప్పుపడుతూ సెన్సార్ బోర్డ్‌కు లెటర్లు రాశారు. అది తెలిసి వాళ్లకు మన చరిత్ర గురించి తెలియదని నవ్వుకున్నాను. శ్రీకాళహస్తి లోని అర్చకులందరికీ 'కన్నప్ప'ను చూపించాం. ఏమైనా పొరపాట్లు- ఉంటే చెప్పమని అడిగాం. ఇందులో ఒక్క ఫ్రేమ్ కూడా మార్చొద్దని వారు అన్నారు. 'భక్తి అంటే ఏంటో ఇందులో చూపించారుని ప్రశంసించారు. అదే నా బలం. ఈ చిత్రం కోసం అనుకున్న దానికంటే ఎన్నో రెట్లు ఎక్కువ ఖర్చు పెట్టాను. ఎంత అనేది మాత్రం చెప్పను. ఇటీవల ఎదురైన పరిస్థితుల వల్ల నేను బాధ పడ్డాను. బాధ అనేది చిన్న పదం అవుతుంది. ప్రస్తుతం నేను దేని గురించి ఆలోచించడం లేదు. మా నాన్న సంతోషంగా ఉండాలి. ఆయన పడిన కష్టానికి నేను ఆయనకు మంచి పేరు తీసుకురాకపోయినా ఫర్వాలేదు. కానీ.. ఆయనకు చెడ్డపేరు తీసుకురాకుడదు. అదే నా తపన. నేను ఇప్పుడు పూర్తిగా శివ భక్తుడిగా మారిపోయాను. ఆయన ధ్యానం చేసుకుంటున్నా కాబట్టి పాజిటివ్‌గా ఉండగలుగుతున్నాను. నేను, ప్రభాస్ చాలా క్లోజ్. అతడు ఎంత గొప్ప నటుడో అతడికి కూడా తెలియదు. ప్రభాస్‌లా చాలా తక్కువమంది ఉంటారు. కెరీర్ ప్రారంభంలో అందరూ సింపుల్‌గానే ఉంటారు. కానీ.. ఇంతపెద్ద స్టార్‌గా ఎదిగాక కూడా అలానే ఉండడం అతని గొప్పతనం. మేము ఎప్పటికీ సోదరులమే. రక్తం పంచుకొని పుట్టినవాళ్లే ఈరోజు నా పతనం కోరుకునేటప్పుడు.. నేను, ప్రభాస్ రక్తం పంచుకొని పుట్టకపోయినా నా మంచి కోరుకుంటున్నాడు. అందుకే ఎన్ని జన్మలకైనా అతడికి రుణపడి ఉంటాను. ఈ కథ కోసం ఎంతోమంది సాయం చేశారు. విజయేంద్రప్రసాద్ సలహాలు కూడా తీసుకున్నాను. మోహన్‌లాల్ పాత్ర అందరినీ సర్‌ప్రైజ్ చేస్తుంది. 'కన్నప్ప' భారీ స్థాయిలో విడుదల కానుంది. 2000లకు పైగా థియేటర్‌లలో దీన్ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. ఈ స్థాయిలో విడుదల అవుతున్నందుకు నాకెంతో ఆనందంగా ఉంది. ఈ విషయంలో ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్‌లకు థాంక్స్ చెప్పాలి. ఒక నటుడిగా మంచి పేరు సొంతం చేసుకోవాలన్నదే నా కోరిక అన్నారు.

## కాలేజీ డేస్‌లోనే మహేశ్ బాబు తెలుసు: త్రిష

కాలేజ్ డేస్ నుండే మహేష్ బాబుతో త్రిష పరిచయయముం దంట. సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రిష జోడీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ జోడికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఉంటుంది. వీరిద్దరు అతడు సినిమాలో నటించగా, అప్పట్లో ఎంత పెద్ద విజయం సాధించిందో అందరికీ తెలిసిన విషయమే. ఇప్పటికి కూడా ఈ సినిమా టీవీలో వేస్తే చాలు ఎంతోమంది చూస్తూ ఉంటారు. ఒక రకంగా టీవీలో బ్లాక్ బస్టర్ సినిమా ఏది అంటే అతడు అనే అంటారు అందరూ. మహేష్ బాబు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వచ్చిన ఈ సినిమా థియేటర్స్ లో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన బుల్లి తెరపై మాత్రం మంచి విజయం సాధించింది. ముఖ్యంగా ఈ చిత్రంలో త్రిష, మహేష్ మధ్య సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. బావ ప్రేమకోసం ఎదురుచూసే పల్లెటూరి అమ్మాయిగా త్రిష పాత్రలో ఒదిగిపోయింది. ఇక మహేష్ బాబు కూడా కాస్త యాటిట్యూడ్ ప్రదర్శిస్తూ సీరియస్‌గా చాలా అద్భుతంగా నటించారు. వారిద్దరి పాత్రలకి ప్రేక్షకులు ఇట్టే కనెక్ట్ అయ్యారు. అతడు తర్వాత త్రిష మహేష్ బాబు కలిసి సైనికుడు సినిమా చేశారు. కానీ ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఆ తర్వాత త్రిష, మహేష్ బాబు కలిసి నటించలేదు. ఇదిలా ఉంటే ఓ ఇంటర్వ్యూలో మహేష్ బాబు గురించి త్రిష ఆసక్తికర కామెంట్స్ చేసింది. మహేష్ బాబు తన ఫేవరెట్ హీరోల్లో ఒకరు అని చెప్పిన ఈ ముద్దుగుమ్మ .. మహేష్ బాబు సెట్ లో చాలా సరదాగా ఉంటాడని, చాలా హార్డ్ వర్క్ చేస్తాడు అని పేర్కొంది.. ఎంత పెద్ద స్టార్ హీరో అయినా కూడా అందరిని చాలా గౌరవిస్తాడు. అసలు కారవాన్ లోకి కూడా వెళ్లడు. తన షూటింగ్ అయిపోయినా కూడా .. మానిటర్ దగ్గర కూర్చొని ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉంటారు.. చాలా మందికి తెలియని విషయం ఏంటంటే మహేష్ బాబు నాకు చాలా కాలం నుంచి తెలుసు. మేము ఇద్దరం కాలేజ్ డేస్‌లో చెన్నైలో ఉన్నాము. మా ఇద్దరికి మ్యూచువల్ ఫ్రెండ్స్ ఉండేవారు. వారి వల్ల మహేష్ తో పరిచయం ఏర్పడింది. ఆ టైం లో మేము యాక్టర్స్ అవుతామని ఊహించలేదు. అప్పుడు హాయ్, బాయ్ ఫ్రెండ్షిప్ మాత్రమే ఉండేది అని త్రిష పేర్కొంది. ఇక ఈ అమ్మడు చాలా రోజుల తర్వాత తెలుగులో చిరంజీవితో విశ్వంభర చేస్తుంది.

## చుట్టమల్లె పాటకు గుర్తింపు రాలేదు

**కొరియో గ్రాఫర్ బోస్కో మార్టిస్ ఆవేదన**

సినిమాలో ఏదైనా పాట హిట్ అయిందంటే.. దాన్ని కంపోజ్ చేసిన మ్యూజిక్ డైరెక్టర్ కష్టం ఎంత ఉంటుందో.. ఆ పాటకి స్టెప్పులు వేయించిన కొరియోగ్రాఫర్ కష్టమూ అంతే ఉంటుంది. కానీ, కొన్నిసార్లు కొన్ని పాటలు సూపర్ హిట్ అయినా.. కొరియోగ్రాఫర్‌కి తగిన గుర్తింపు లభించదు. అలాంటి పరిస్థితే తనకు వచ్చింది అంటున్నారు బోస్కో మార్టిస్. ఎన్టిఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన 'దేవర' సినిమా ఏ రేంజ్ సక్సెస్ సాధించిందో అందరికి తెలిసిందే. ఈ సినిమాలో పాటలు కూడా సూపర్ హిట్ అయ్యాయి. అందులోనూ ప్రత్యేకంగా ఎన్టిఆర్, హీరోయిన్ జాన్వీ కపూర్‌పై రూపొందించిన 'చుట్టమల్లె' సాంగ్‌కి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వచ్చింది. చుట్టమల్లె పాటకి అనిరుధ్ స్వరాలు అందించిన విషయం తెలిసిందే. అయితే ఈ పాటను కొరియోగ్రాఫీ చేసింది బోస్కో మార్టిసే. కానీ, ప్రమోషన్స్ సమయంలో తన గురించి పెద్దగా మాట్లాడకపోవడం ఎంతో బాధ కలిగించిందని బోస్కో అన్నారు. కనీసం జాన్వీకపూర్ అయినా.. తన గురించి మాట్లాడుతుందని అనుకున్నాను కానీ, అది కూడా జరగలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే హిందీలో 'బ్యాడ్ న్యూస్' అనే చిత్రంలోని 'తౌబా తౌబా' పాటకి తానే కొరియోగ్రాఫీ చేశానని చెప్పారు. ఆ సినిమా ప్రమోషన్స్‌లో విక్కీ కౌశల్ తన గురించి గొప్పగా చెప్పారని పేర్కొన్నారు. ఏదైనా పాటలు పాపులర్ అయినప్పుడు కొరియోగ్రాఫర్‌కు తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కానీ పరిశ్రమలో ఇది కొరవడిందని తెలిపారు.

## హాలీవుడ్ నటుడు టామ్ క్రూజ్‌తో నీహారిక

**నమ్మలేక పోతున్నానంటూ..ఎమోషనల్**



ప్రపంచవ్యాప్తంగా యాక్షన్ ప్రియులు ఎంతగానో అభిమానించే టామ్ క్రూజ్‌ను కలవడం సంతోషంగా ఉందని నటి నీహారిక చెప్పారు. ఇది నిజమేనని నమ్మడానికి చాలా సమయం పట్టేలా ఉందని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. అంతేకాకుండా.. కలలో కూడా తాను ఇలాంటిది ఊహించలేదంటూ తన ఆనందాన్ని తెలియజేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. దీనిని చూసిన సినీ ప్రముఖులు, నెటిజన్లు.. నువ్వు సూపర్ లక్కీ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. హాలీవుడ్ ప్రముఖ నటుడు టామ్ క్రూజ్‌ను సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్, నటి నిహారిక కలిశారు. టామ్ క్రూజ్ నటించిన 'మిషన్ ఇంపాసిబుల్: ద ఫైనల్ రెకనింగ్' సినిమా ప్రీమియర్ యూకేలో జరిగింది. తమ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా వివిధ దేశాలకు చెందిన సోషల్‌మీడియా తారలను ఈ ప్రీమియర్ షోకు టీ-మ్ ఆహ్వానించింది. ఇందులో పాల్గొన్న నిహారిక.. టామ్ క్రూజ్‌తో ఫొటోలకు పోజులిచ్చారు. దీనికి సంబంధించిన ఒక ప్రత్యేక వీడియోను ఆమె ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా విశేష ప్రేక్షకాదరణను సొంతం చేసుకున్న 'మిషన్ ఇంపాసిబుల్' ఫ్రాంఛైజీల్లో భాగంగా రూపొందిన ఎనిమిదో చిత్రమిది. స్పై యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో క్రిస్టోఫర్ మేక్క్వారీ దీనిని రూపొందించారు. శనివారం ఈ సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా టామ్ క్రూజ్ కేన్స్ వేడుకల్లోనూ పాల్గొన్నారు. 'మిషన్ ఇంపాసిబుల్: ది ఫైనల్ రెకనింగ్' ను కేన్స్‌లో ప్రదర్శించారు. ఈ ప్రీమియర్ ముగిసిన తర్వాత ప్రేక్షకులు ఐదు నిమిషాల పాటు- నిలబడి చప్పట్లు- కొట్టడం విశేషం. దీంతో ఆయన భావోద్వేగానికి గురయ్యారు. తన సినీ ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. 'ఈ ఫ్రాంఛైజీలో నన్ను భాగం చేసినందుకు దర్శకుడికి కృతజ్ఞతలు. నా దశాబ్దాల ప్రయాణంలో నేను వేసిన ప్రతి అడుగుకు మీరు సహకరించారు. ఈరోజు ఇక్కడ కేన్స్‌లో ఇలాంటి అద్భుతమైన క్షణాలు గడుపుతానని కలలో కూడా ఊహించలేదని అన్నారు. సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా పేరు తెచ్చుకున్న నిహారిక ప్రస్తుతం సినిమాల్లోనూ యాక్ట్ చేస్తున్నారు.

# అందరి దృష్టి కోహ్లీపైనే..



ఐపీఎల్ శనివారం పునః ప్రారంభంకానుంది. చిన్నస్వామి వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్ జరగనుంది. అయితే టెస్టు ఫార్మాట్?కు గుడ్?బై చెప్పిన తర్వాత విరాట్ కోహ్లీ తొలిసారి బరిలో దిగనుండడం వల్ల అందరి దృష్టి అతడిపైనే నెలకొంది. దీంతో విరాట్‌ను అభినందించేందుకు అభిమానులు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా ఐపీఎల్ అంటే స్టేడియం అంతా రంగురంగుల జెర్సీలతో నిండిపోతుంది. కానీ, చిన్నస్వామిలో శనివారం రాత్రి కాస్త డిఫరెంట్ వాతావరణం కనిపించే ఛాన్స్ ఉంది. విరాట్ టెస్టులకు వీడ్కోలు పలికిన నేపథ్యంలో ఆర్సీబీ అభిమానులంతా టెస్టు జెర్సీ (తెల్లని జెర్సీ)లతో కింగ్?కు ఘనంగా స్వాగతం పలకాలని ప్లాన్? చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు తగ్గట్లగానే స్టేడియం బయట కూడా విరాట్ టెస్టు జర్సీలనే అమ్ముతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఈ ఐపీల్ సీజన్?లో విరాట్ నిలకడగా రాణిస్తున్నాడు. ఇప్పటికే 11మ్యాచ్?లలో 68.13 యావరేజ్?తో 505 పరుగులు చేశాడు. దీంతో ప్రస్తుత ఐపీఎల్ టోర్నీలో అత్యధిక పరుగులు బాదిన లిస్ట్‌లో నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇందులో 8 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఐపీఎల్?లో ఇప్పటివరకు ఏ ఇతర బ్యాటర్? కూడా ఐపీఎల్?లో ఇన్నిసార్లు ఈ ఫీట్ సాధించలేదు. ఈ లిస్ట్?లో వార్నర్ (7), కేఎల్ రాహుల్ (6), ధావన్ (5) వరుసగా ఉన్నారు. ఈ సీజన్?లో ఆర్సీబీ నిలకడగా రాణిస్తుంది. ప్రస్తుతం ఆడిన 11 మ్యాచ్?ల్లో 8 విజయాలతో పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచింది. లీగ్?లో మరో మూడు మ్యాచ్?లు ఆడాల్సి ఉంది. ఇందులో ఒక్కటి నెగ్గినా ప్లేఆఫ్స్?కు ఈజీగా వెళ్లిపోతుంది. 17ఏళ్లలో ఒక్కసారి కూడా టైటిల్ గెలవని ఆర్సీబీ , ఈసారి పక్కా ఛాంపియన్?గా నిలవడమే లక్ష్యంగా పెట్టుకుంది.




## టాప్-2 స్థానాల కోసం పెరిగిన పోటీ

భారత్-పాకిస్తాన్ ఉద్రిక్తతల కారణంగా వారంపాటు నిలిచిపోయిన ఐపీఎల్ 2025 తిరిగి ప్రారంభం కానుంది. శనివారం రాత్రి బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%), కోల్‌కతా నైట్ రైడర్స్ (%ఖఖ=%) మధ్య జరిగే మ్యాచ్‌తో ఐపీఎల్ సీజన్ రీస్టార్ట్ అవుతుంది. లీగ్ దశలో మరో 13 మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి, ప్లేఆఫ్ పోటీ రసవత్తరంగా మారింది. ఇప్పటివరకూ సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ (%జూఖ%) జట్లు ఇంటిదారి పట్టాయి. ఏడు జట్లు ఇంకా ప్లే ఆఫ్ రేసులో ఉన్నాయి. ఈ దశలో ఒక్క మ్యాచ్ ఓటమి కూడా ప్లే ఆఫ్ అవకాశాలను దెబ్బతీయవచ్చు.ప్లేఆఫ్ స్థానం కన్ఫామ్ అవుతుందనుకున్న జట్లు ఇప్పుడు టాప్-2 స్థానాల కోసం ప్రయత్నిస్తున్నాయి. ప్లే ఆఫ్స్ చేరిన జట్లలో తొలి 2 స్థానాల్లో నిలిచిన జట్లకు ఓ మ్యాచ్ ఓడినా, మరో అవకాశం లభిస్తుంది. దాంతో ఫైనల్‌కు చేరుకోవడానికి రెండు అవకాశాలను అందిస్తుంది. గుజరాత్ టైటాన్స్ ప్రస్తుతం 11 మ్యాచ్‌లలో 8 విజయాలు సాధించి 16 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. ప్లేఆఫ్ బెర్త్ కన్ఫామ్ చేసుకోవడానికి ఒక విజయం దూరంలో ఉంది. ఆర్‌సీబీ కూడా 16 పాయింట్లతో ఉంది, రెండు జట్లు టాప్-2 స్థానం కోసం స్ట్రాంగ్ కంటెండర్లుగా ఉన్నాయి.శ్రేయస్ అయ్యర్ సారథ్యం వహిస్తున్న పంజాబ్ కింగ్స్ 11 మ్యాచ్‌లలో 7 విజయాలు ఓ మ్యాచ్ రద్దుతో 15 పాయింట్లతో మూడవ స్థానంలో ఉంది. టాప్-2లోకి రావడానికి పంజాబ్ మిగిలిన మ్యాచ్‌లన్నీ గెలవాలి. లేకపోతే గుజరాత్ లేదా ఆర్‌సీబీ ఓ మ్యాచ్ ఓడిపోవాలి. 4వ స్థానంలో ఉన్న ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్ రేసులో నిలవాలంటే మిగిలిన రెండు మ్యాచ్‌లలో గెలవాలి. ఢిల్లీ క్యాపిటల్స్ కూడా రేసులో ఉంది. కానీ వారు టాప్-2లోకి రావడానికి మిగిలిన 3 మ్యాచ్‌లను గెలవాలి. మెరుగైన రన్ రేట్ సాధించక తప్పదు. ఈ సీజన్‌లో కోల్‌కతా ఇప్పటివరకు 12 మ్యాచ్‌లు ఆడి, 5 గెలిచింది, 6 ఓడింది. ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. కేకేఆర్ ఖాతాలో ప్రస్తుతం 13 పాయింట్లు ఉన్నాయి. లీగ్ దశ మ్యాచ్‌లు నేడు ఆర్సీబీతో, మే 25న ఎస్‌ఆర్‌హెచ్‌తో మ్యాచ్ మిగిలి ఉన్నాయి. ఈ మ్యాచ్ నెగ్గితే కేకేఆర్ 15 పాయింట్లకు చేరి ప్లే ఆఫ్ రేసులో ఇంకా ఉంటుంది. ఒకవేళ మ్యాచ్ ఓడినా, వర్షం పడి రద్దయినా కేకేఆర్ ఇంటిదారి పట్టనుంది.

# ముంబయిలో ఇకపై టికెట్లు ఎవరిని అడగాలో తెలుసు'

**మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్**






ప్రతిష్ఠాత్మక వాంఖడే స్టేడియంలో ఓ స్టాండ్‌కు టీమ్‌ఇండి యా స్టార్ రోహిత్ శర్మ పేరు పెట్టడంపై తోటి క్రికెటర్లు, మాజీలు అతడికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ క్రమం లోనే మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ రోహిత్‌కు అభినందనలు తెలిపాడు. రోహిత్ క్రికెట్‌లో సాధించిన విజయాలకు సరైన గుర్తింపు లభించిందని అన్నాడు. అలాగే ఇప్పట్నుంచి టికెట్లు ఎవరిని అడగాలో తనకు తెలుసు అంటూ సరదాగా పేర్కొన్నాడు. 'హేయ్ రోహిత్ వాంఖడే స్టేడియంలోని ఈ స్టాండ్స్‌కు ఎన్నో సిక్స్‌లు పంపించావు. అందుకే స్టేడియంలో ఈ రోజు నీ పేరిట ఒక స్టాండ్ వచ్చింది. ప్రపంచంలో అత్యుత్తమ స్టేడియాల్లో వాంఖడే ఒకటి. ముంబయి జట్టు, టీమ్‌ఇండియాకు నువ్వు అందించిన సేవలకు ఇది నీకు దక్కిన రివార్డ్. ఈ గౌరవానికి నువ్వు పూర్తి అర్హుడివి. ఇదే గ్రౌండ్‌లో మళ్లీ మళ్లీ ఆడాలని నువ్వు కోరుకుంటావు. నీకు, నీ కుటుంబ సభ్యులకు ఇవి అద్భుతమైన క్షణాలు. ఈ రోహిత్ శర్మ స్టాండ్?లోకి నువ్వు మరెన్నో సిక్స్‌లు పంపించాలని కోరుకుంటున్నా' అని ద్రవిడ్ పేర్కొన్నాడు. ఇక చివర్లో ముంబయిలో తనకు ఎప్పుడైనా టికెట్లు కావాల్సి వస్తే ఎవరిని అడగాలో నాకు తెలుసంటూ అంటూ ద్రవిడ్ ఫన్నీగా అన్నాడు. ఈ వీడియోను ముంబయి ఇండియన్స్ తమ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్?లో షేర్ చేసింది. కాగా, శుక్రవారం వాంఖడే స్టేడియంలో ఓ స్టాండ్?కు అధికారికంగా రోహిత్ శర్మ పేరు పెట్టారు. ముంబయి క్రికెట్ అసోసియేషన్ శుక్రవారం ఈ కార్యక్రమాన్ని గ్రాండ్?గా నిర్వహించింది.

ఈ ఈవెంట్?కు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, రోహిత్ తల్లిదండ్రులు గురునాథ్‌శర్మ, పూర్ణిమ హాజరయ్యారు. సీఎం ఫడణవీస్‌తో కలిసి రోహిత్ తల్లిదండ్రులు ఈ స్టాండ్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రోహిత్ తల్లిదండ్రులు, భార్య రితిక ఎమోషన్ అయ్యారు.మరోవైపు, తన పేరుతో ఓ స్టాండ్ ఉన్న స్టేడియంలో మ్యాచ్‌లు ఆడబోతుండడం ప్రత్యేక అనుభూతి అని రోహిత్ అన్నాడు. క్రికెట్ స్టేడియంలో తన పేరిట ఓ స్టాండ్ పెడతారని కలలో కూడా ఊహించలేదని రోహిత్ పేర్కొన్నాడు.

# ఇంటర్మీడియట్ వరకు అప్ గ్రేడ్ అయిన ఖిలాషాపూర్ కేజీబీవీ




జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్ )మే 17: మండలంలోని ఖిలాషాపూర్లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం 2025-2 విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ వరకు అప్గ్రేడ్ అయిందని స్పెషల్ ఆఫీసర్ జి.హేమలత తెలిపారు. ప్రభుత్వం కేజీబీవీలో ఇంటర్మీడియట్ వరకు పొడగిస్తూ ఒకేషనల్ కోర్సు (ఎంఎల్) మంజూరు చేసిందని. ఈ కోర్సులో 40 సీట్లు అందుబాటులో ఉంటాయని, పదవ తరగతి ఉత్తీర్ణులైన ఆసక్తి గల బాలికలు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. అలాగే 6 తరగతిలో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని. వివరాల కోసం సెల్ నెంబర్ 9666930586ను సంప్రదించాలని ఆమె తె పారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609